

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 19 అక్టోబర్ 2024 12 పేజీలు


### గ్రూప్ 1 ఆందోళనతో రేవంత్ సర్కార్

## మనుగడ ప్రమాదకరం

- సీఎం సీటు కోసం గోతికాడ నక్కలా ఎదురు చూస్తున్నారు
- గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనకు సంపూర్ణ మద్దతు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనతోనే కాంగ్రెస్ ప్రభుత్వం మనుగడే ప్రశ్నార్థంగా మారే ప్రమాదముందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా నేతలతో కలిసి బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోనే కొందరు నేతలు సీఎం సీటు కోసం గోతికాడ నక్కలా ఎదురు చూస్తున్నారని (మిగతా 2లో)





### గ్రూప్స్ 1,2,3 పరీక్షల నిర్వహణ పటిష్ట బందోబస్తుతో

## పకడ్బందీగా ఉండాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలలో గ్రూప్స్1,2,3 పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి అని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్1, 2, 3 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్ల, తీసుకో వాల్సిన జాగ్రత్తల పై పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటి లోగా పూర్తి చేయాలని కమిషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల ధృవీకరణ పూర్తయిన తర్వాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నా పత్రాల, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ లను (మిగతా 2లో)

### మహిళా సమస్యలన్నింటికీ శుక్రవారం సభ

## ఒక పరిష్కార వేదిక

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2లో





### మాదకద్రవ్యాల నియంత్రణకు

## కట్టుదిట్టమైన చర్యలు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు
- గంజాయి తో పాటు గుడుంబా నివారణకు పక్కా కార్యాచరణ
- జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో మాదక ద్రవ్యాల గంజాయి నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలోజిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని ఎస్పీ అఖిల్ మహజాన్ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను (మిగతా 2లో)



### ప్రభుత్వ భూముల సర్వే

## పకడ్బందీగా నిర్వహించాలి



- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య,రాయికల్**

ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాయికల్ మండలంలోని ప్రభుత్వ భూములను కలెక్టర్ సత్య ప్రసాద్,జగిత్యాల ఆర్డీఓతో కలిసి పరిశీలించారు.సంబంధిత (మిగతా 2లో)

# బీఆర్ఎస్ చీకటి పాలనతో ఆర్థిక విధ్వంసం

**- లక్షల కోట్ల అప్పులు చేసి సొంత ఆస్తులు పెంచుకున్నారు - దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వ్యాఖ్యలు**

**- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య, కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు జిల్లా సర్వతోము ఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోమటి రెడ్డి మాట్లాడారు. గతంలో తెలంగాణను పాలించిన బిఆర్ఎస్ పార్టీ అవినీతి, బంధు ప్రీతి,గడీలపాలనతో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని,బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని దివాలా తీయించి, అప్పుల కుప్పగా మార్చి సొంత ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు. సగటు జీవి నెలకు 16000 సంపాదిస్తే అందులోంచి 7వేల రూపాయలు అప్పులు తీర్చడానికి వెళ్తే ఆ కుటుంబం పరిస్థితి ఏవిధంగా ఉంటుందో నెలకు ఏడు వేల కోట్ల రూపాయలు అప్పులకే వెళ్ళడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితి అదే విధంగా ఉందని నరేందర్ రెడ్డి అన్నారు.రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఈ ఆర్థిక విధ్వంసానికి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నాడు ఉన్నటువంటి గంగుల కమలాకర్ సైతం



బాధ్యుడేనని అన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వెళ్లి పోలీసు కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చి, కాంగ్రెస్ పార్టీపై చేసిన ఆరోపణలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు.గత ఏడాది క్రితం నిర్మించినటువంటి కేబుల్ బ్రిడ్జి మరియు జంక్షన్లు కమీషన్ల కక్కుర్తి వల్లే తొందరగా చెడిపోయాయని అందుకు కారణం కాంగ్రెస్ పార్టీ ఎలా అవుతుందని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పలుమార్లు గత అయిదు సంవత్సరాలు గా బల్దియా లో జరిగిన అవినీతి అక్రమాల పై విచారణ జరగాలని కొరదని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దీనిపై ఎందుకు మాట్లాడుతలేదని నరేందర్ రెడ్డి అన్నారు.భూకబ్జాల రొచ్చులో బాధ్యులుగా ఉన్నటువంటి బిఆర్ఎస్ నాయకులను తీసుకొనిపోయి సిపికి కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి అన్నారు.దొంగే దొంగ దంగా అన్నట్లు గంగుల నిర్వాకం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలు బిఆర్ఎస్ పాలనతో బేజారై పోయారని అవినీతి భూకబ్జాలతో ప్రజలను పరేషాన్ చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో జిల్లాను అభివృద్ధి వైపు తీసుకెళ్లడం దుకు కృషి చేస్తున్నామన్నారు. ఇన్ని రోజులు టిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి అక్రమాలను కడిగి వేయడం కోస మే కాస్త సమయం పట్టిందని జిల్లాను ప్రణాళిక బద్ధంగా అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందు కు కృషి చేస్తామన్నారు.బిఆర్ఎస్ నగర అధ్యక్షు డు మేయర్ పై చేసిన ఆరోపణల పేపర్ క్లిప్పింగ్ లు,వీడియోలు నరేందర్ రెడ్డి మీడియా ముందు ప్రదర్శించారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దండి రవీందర్,జీడి రమేష్,కుర్ర పోచయ్య, షబానా మహమ్మద్, ముల్కల కవిత,జ్యోతి రెడ్డి,ఊరడి లత, మహాలక్ష్మి, హసీనా, తిరుమల,శిరీష్,వెంకట్ రెడ్డి,లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎల్లారెడ్డి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, యాదవ సంఘం మాజీ అధ్యక్షులు కర్రె దేవరాజు (38) మరణించాడు. విష యం తెలుసుకున్న మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల్ ఎల్లారెడ్డి దేవరాజు భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతుగా రూ. 10000 ఆర్థిక సాయం అందించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎల్లారెడ్డి వెంట అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోనెల పెద్దులు, గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి, కోశాధికారి పూదరి రమేష్, దూలం నరేష్, వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, షాబోద్దీన్, మాజీ 3 వ వార్డు మెంబర్ రాయణవేణి స్వరూప – చంద్రయ్య, మాజీ 4 వ వార్డు మెంబర్ బండారి రజిత – రవి పటేల్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల సమ్మయ్య, మేకల కోమల్ రెడ్డి, నల్లవెల్లి భవాని శంకర్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని దేవరాజు అంతిమ యాత్ర కు వీడ్కోలు పాల్గొన్నారు.

## మహిళా ప్రాంగణంలోని భవనాల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య,తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి మహిళా శిశు కేంద్రం (మహిళా ప్రాంగణం)లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించినట్లు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు శుక్రవారం ఉదయం మహిళా శిశు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి ప్రాంగణంలోని భవనాలను, ఇటీవల చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళా శిశుకేంద్రంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా వసతి గృహం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు సంబంధించిన అంచనాలను వెంటనే తయారు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అంచనాలను అందజేస్తే ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా,సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక ఇంజినీర్ అనిత సింగ్నాథ్, సీనియర్ అసిస్టెంట్ సుధా, అకౌంటెంట్ రాజా కిషన్ రెడ్డి, వార్డెన్లు రేణుక, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో 12 రోజుల కవల పిల్లలను కాపాడిన న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి

**సూర్య, కరీంనగర్ టౌన్**



ప్రమాదకర పరిస్థితుల్లో అత్యంత అరుదైన "ఓ నెగటివ్" గ్రూప్ రక్తాన్ని గత 30 ఏళ్లుగా దానం చేస్తున్నానని, ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడడంతో పాటు నేటివరకు 64 సార్లు రక్తదానం చేయడం జరిగిందని బీజేపీ నేత, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన అనుమల్ల రాజేందర్ దంపతులకు 12 రోజుల క్రితం ఇద్దరు కవల పిల్లలు జన్మించగా వారిద్దరు తీవ్ర రక్తహీనతతో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టడుతూ నగరంలోని స్టార్ పిల్లల దవాఖానలో చికిత్స పొందుతుండగా "ఓ నెగటివ్" రక్తం అత్యవసరం కాగా బీజేపీ అనుబంధ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ ను సంప్రదించగా దూలం కళ్యాణ్ బేతి మహేందర్ రెడ్డికి తెలుపగా మహేందర్ రెడ్డి వెంటనే వెళ్లి "ఓ నెగటివ్" రక్తాన్ని ఆ 12 రోజుల కవల పిల్లలకు దానం చేసి వారి ప్రాణాలు కాపాడడం జరిగిందని తెలిపారు. ఈ రక్తదానం ద్వారా మహేందర్ రెడ్డి నేటివరకు 64 సార్లు ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే రక్తదానం చేయడం ద్వారా రోగి ప్రాణాలనే కాపాడడంతో పాటు వారి కుటుంబాన్ని రక్షించిన వారమవుతామని, అందుకే ఎలాంటి భయాలు లేకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని బేతి మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన బేతి మహేందర్ రెడ్డిని కరీంనగర్ బార్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ న్యాయవాదులతో పాటు 40 డివిజన్ ప్రముఖులు, బీజేపీ పార్టీ శ్రేయోభిలాషులు తదితరులు బేతి మహేందర్ రెడ్డిని అభినందించారు.

## నూతన నియామకం

**సూర్య, గన్నేరువరం**



తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కరీంనగర్ జిల్లాకు చెందిన అనుమాండ్ల కిషోర్ ని ఎన్నుకున్నారు.హైదరాబాద్ లో జరిగిన మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుని గా బైరా శంకర్ ని ఏక గ్రీవంగా ఎన్నుకోబడ్డరు.అలాగే స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా అనుమాండ్ల కిషోర్ని నియమించారు.అనుమండ్ల కిషోర్ గన్నేరువరం మండలంలో జంగపల్లి గ్రామం లో గాత 8 సంవత్సరాల నుండి మీసేవ కేంద్రం ని నిర్వహిస్తున్నారు ఈయన నియామకం పట్ల జిల్లా లోని పలువురు మీసేవ సెంటర్ మిత్రులు ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## లీజు మిల్లులను పరిశీలించిన సిసిఐ అధికారులు

**- త్వరలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**సూర్య, జమ్మికుంట**



ఈ సీజన్లో ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ లీజుకు తీసుకున్న కాటన్ మిల్లులను శుక్రవారం అధికారులు పరిశీలించారు జమ్మికుంట పరిధిలో గల మార్కెట్ యార్డ్, సీసీఐ కి నోటిఫైడ్ చేసి కేటాయించిన 7 జిన్నింగ్ మిల్లులను వరంగల్ సీసీఐ బ్రాంచ్ మేనేజర్ అర్జున్ ఎస్ దావే జమ్మికుంట సీసీఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్ సందర్శించారు జిన్నింగ్ మిల్లుల లో వెబ్రిడ్జి, ఫైర్ ఫైటింగ్ ఎక్విప్ మెంట్, ఇన్సూరెన్స్, అన్నీ సక్రమంగా ఉన్నాయా అని తనిఖీ చేశారు శాఖ వారిచే సాఫ్ట్ వేర్ ఇన్స్టాలేషన్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ ద్వారా జిన్నింగ్ మిల్లులు నోటిఫైడ్ చేసిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా సీసీఐ అధికారులు మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని ఇంటి వద్దనే ఎండ బెట్టి, శుభ్రపరిచి తేమ శాతం 8% నుండి 12% వచ్చే విధంగా చూసుకొని పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి విక్రయించుకోవాలని సూచించారు పత్తి ని తీసుకొని వచ్చినప్పుడు ఆధార్ కార్డు జిరాక్స్ . పట్టా దార్ పాస్ బుక్ జిరాక్స్ . ఆధార్ తో అనుసంధానం చేసిన బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ తో అనుసంధానం ఉన్న సెల్ కి వచ్చే ఓటీపీ ఫోన్ తీసుకురావాలని సూచించారు అతి త్వరలో సీసీఐ కొనుగోలు కేంద్రాలని ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు మార్కెట్ కార్యదర్శి మల్లేశం పలువురు వ్యాపారులు మార్కెట్ అధికారులు ఉన్నారు

## విద్యార్థినికి చేయూతనందించిన కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం బాలయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సాయబ్ పల్లెకు చెందిన ఎంబీబీ విద్యార్థిని కామెర సమతకు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆర్థికంగా చేయూతనందించారు. నేతకాని సామాజికవర్గానికి చెందిన కామెర సంపత్ కుమార్తె సమతను కరీంనగర్ లోని నిగమా కళాశాలలో ఎంబీబీ చదివిస్తున్నాడు. అయితే ఫీజులు కట్టలేని పరిస్థితిలో కాలేజీ మానేసింది. కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం క్యాంపు కార్యాలయానికి పిలిపించి ప్రథమ సంవత్సరానికి సంబంధించిన ఫీజు మొత్తాన్ని చెక్ రూపంలో సమతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి , తిరుమల్ రెడ్డి, కొండల్ రెడ్డి, జి.రాజేందర్ రెడ్డి, టి.రాజేందర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, కొత్త తిరుపతిరెడ్డి, ఆసిఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదుగాలి

**- మెప్మా పిడి స్వరూప రాణి**

**సూర్య, జమ్మికుంట**

ప్రస్తుత పోటీ సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదుగుతూ, ముందుకు నడవాలని మెప్మా పిడి స్వరూప రాణి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటిలు అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇందిరా మహిళా శక్తి కాంటీన్ ను మెప్మా పిడి స్వరూప రాణి, డిఎంసి శ్రీవాణి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మెప్మా పిడి స్వరూప రాణి, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కోటి మహిళలు కోటీశ్వరులు అనే కార్యక్రమం ఏర్పాటు చేసిందని, అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి కింద శ్రీ లక్ష్మి %×% సమాఖ్యలోని సంఘ సభ్యులు గ్రూప్ గా ఏర్పాటు అయి కాంటీన్ ను ఏర్పాటు చేసుకున్నారు. వ్యాపారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు అందించారు. కాంటీన్ వంటి గ్రూప్ యూనిట్లు, వ్యక్తిగత యూనిట్ లను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదుగాలని వారు అన్నారు. అనంతరం 51 ఇండివిద్యువల్ యూనిట్లు 9 గ్రూప్ యూనిట్లను పిడి స్వరూప రాణి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సాయిని రమ, వీరన్న, దేశిని రాధ సదానందం, ఎలగందుల స్వరూప శ్రీహరి, మెప్మా ఇంచార్జి టిఎంసి మానస, సిఎల్ ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు విజయ, అనూషలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పని చేసి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తా

### - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పని చేసి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తా అని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల నియోజక వర్గానికి చెందిన 22 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 6 లక్షల 35వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాల కొసం 14 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. 15 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జగిత్యాల నియోజక వర్గానికి 75కోట్ల ఆర్ అండ్ బి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.ప్రపోజల్స్ కూడా పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచంద్రరావు,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు బాలముకుందం, నారపాక రమేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా శాఖ అధికారులపై ఆర్జేడీకి యుఎస్పీసీ ఫిర్యాదు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలోని ఇద్దరు మండల విద్యాధికారులు, డి సి ఇ బి సెక్రటరీ, జిల్లా సైన్స్ అధికారిల ప్రవర్తన అక్షేపనీయంగా ఉందని జిల్లా యుఎస్పిసి కమిటీ వరంగల్ ఆర్జేడీకి శుక్రవారం ఫిర్యాదు చేశారు. జిల్లాలో ఈ మధ్యనే పి ఆర్ టి యు జిల్లా సర్వ సభ్య సమావేశంలో జగిత్యాల రూరల్, గొల్లపల్లి మండల విద్యాధికారులు, జిల్లా డిసీ ఇబి సెక్రటరీ, జిల్లా సైన్స్ అధికారి బ్యాడ్జీలు, సంఘం కండువాలు ధరించి పాల్గొనడం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకం కావడం వల్ల వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. స్కూలు కాంప్లెక్సు సబ్జెక్టు ఉపాద్యాయుల సమావేశంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన వ్యక్తికి డి సి ఇ బి సెక్రటరీ మనోహర చారి ప్రభుత్వ శిక్షణ కార్యక్రమంలో సన్మానం చేయడం నిబంధనలకు విరుద్ధం అని ఫిర్యాదులో వివరించారు. ఇలాంటి చర్యలు విద్యారంగంలో పెను పోకడలకు దారి తీస్తాయని కావున విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని యు ఎస్ పి సి తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా టి ఎస్ యు టి ఎఫ్ అద్యక్షులు తీరుకోవెల శ్యామ్ సుందర్, డిటీఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి, బిటీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల శంకర్ బాబు, టిపి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రామచంద్రం, టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్ పాల్గొన్నారు.

## గణేష్ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో ఘనంగా 'పౌర్ణమి పూజ'

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని గణేష్ నవ దుర్గా మండలి ఆద్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో గురువారం సాయంత్రం ఘనంగా 'పౌర్ణమి పూజ' నిర్వహించారు. గణేష్ నవదుర్గా మండలి ఆద్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో నిర్వహించిన దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సహకరించిన దాతలు, పాత్రికేయ మిత్రులను ఘనంగా సత్కరించారు.అనంతరం అమ్మవారి ఓడి బియ్యంతో అన్నప్రసాదం వితరణ జరిపారు.ఈ సందర్భంగా గణేష్ నవ దుర్గా మండలి అద్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు ముగిసిన అనంతరం కోజాగిరి పౌర్ణమి సందర్భంగా 'పౌర్ణమి పూజ' నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఉత్సవాలకు సహకరించిన దాతలు,పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ నవదుర్గ మండలి ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్,ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్,సహాయ కార్యదర్శి పోతని రాజేశం,కోశాధికారి ఆడువాల ప్రభాకర్,సభ్యులు కటుకం గంగారాం,సంకు అశోక్,కస్తూరి రాజేశ్వర్,గాజుల రమేష్,వేముల నందీశ్వర్,కార్తీక్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ నాయకుల ఆద్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**సూర్య మెట్‌పల్లి టౌన్**



కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జన్మదినం సందర్భంగా పట్టణ బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు అబ్దుల్ జావీద్ ఆద్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివ కిరణ్, షారుక్, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా కోసం ప్రవాసీ ప్రజావాణిలో దరఖాస్తు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గల్ఫ్ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా తమ కుటుంబానికి ఇచ్చి ఆర్థికంగా సహాయం అందించి ఆదుకోవాలని గల్ఫ్ మృతుడు తౌటు రామచంద్రం కుమార్తెలు ప్రవళిక, అక్షితలు శుక్రవారం హైదరాబాద్ బేగంపేట ప్రజాభవన్ లో 'ప్రవాసీ ప్రజావాణి'లో దరఖాస్తు చేశారు. జగిత్యాల పట్టణం క్రిష్ణానగర్‌కు చెందిన రామచంద్రం జనవరిలో దుబాయిలో మృతి చెందారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌లు చొరవ తీసుకొని తమకు రూ.5 లక్షల మృతధన సహాయం ఇప్పించాలని ప్రవళిక, అక్షితలు విజ్ఞప్తి చేశారు. మాజీ ఐఎఫ్ఎస్ అధికారి, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు మంద భీంరెడ్డిలు దరఖాస్తు చేయడంలో వారికి సహకరించారు.

## శ్రీ సాయిరామ దేవాలయ హుండీ లెక్కింపు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయ హుండీ లెక్కింపు శుక్రవారం ఆలయంలోని మహా మండపంలో విప్పి లెక్కించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కే. కాంతరెడ్డి తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో రూ,, 2, 26, 8,86 రూపాయలు వచ్చినట్లు ఆయన తెలిపారు. అలాగే మిశ్రమ బంగారం, మిశ్రమ వెండి హుండీలో రాగ కంసాలి లేనందు కారణం వల్ల మళ్ళీ తిరిగి హుండీలోనే వేసినట్లు తెలిపారు. ఇట్టి రూపాయలను దేవాలయం పేరు మీద గల బ్యాంకు ఖాతాలో వేయనున్నట్లు ఈఓ తెలిపారు. ఈ లెక్కింపులో దేవాదాయ పర్యవేక్షకులు ఎం రాజ మొగిలి,ఆలయ సేవ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

### శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం స్వామివారి హుండీలను విప్పి లెక్కించినట్లు ఆలయ ఈవో విక్రం తెలిపారు. ఈ ఉండి లెక్కింపులో రూ. 86,506 రూపాయలు వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ లెక్కింపులో దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ రాజమౌళి, జూనియర్ అసిస్టెంట్ పి. నరసయ్య, సిబ్బంది గంగాధర్, రాజేందర్,సేవ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో పేద విద్యార్థులకు షూస్ పంపిణీ

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో శుక్రవారం గోదురు ఉన్నత పాఠశాలలో పేద విద్యార్థులకు సింగిల్ పే పేరెంట్ పేద పిల్లలకు గ్రామ మాజీ ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి మాజీ వార్డ్ మెంబర్ బైరివెంకటస్వామి పదివేల రూపాయల విలువగల షూస్ పిల్లలకు బహుకరించారు. ప్రధానోపాధ్యాయులు బండారి మధు మరియు ఉపాధ్యాయ బృందం వారికి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జన్మదిన వేడుకలు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శుక్రవారం ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే కోరుట్లలో విలీన గ్రామమైన ఎకిన్పూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,కోరుట్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాశిరెడ్డి మోహన్ రెడ్డి, సజ్జు, ఫ యేం, సురేందర్, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, సాయి, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణం నిలిపివేయాలని వినతి

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని స్వయంభు హనుమాన్ దేవాలయం వద్ద ఓ వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణ పనులను నిలిపి వేయాలని పట్టణానికి చెందిన 8,9,10,20 వ వార్డులకు చెందిన ప్రజలు, స్వయంభు హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు మున్సిపల్ కమిషనర్ మోహన్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ దేవాలయం ముందు రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేస్తున్నాడని. నిర్మాణం ప్రారంభం ముందే పలుమార్లు టౌన్ ప్లానింగ్ అధికారికి, మున్సిపల్ కమిషనర్ కు పలుమార్లు తెలియజేశామని అయినప్పటికీ నిర్మాణ పనులు నిలిపివేయలేదని వారు తెలిపారు. ఇప్పటికైనా నిర్మాణ పనులు నిలిపివేయాలి వినతి పత్రం లో కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉజగిరి శ్రీనివాస్, సుధాకర్, శ్రీనివాస్, ప్రసాద్, శేఖర్, కృష్ణ బాబు, తేజ, నరేష్, కళ్యాణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్న కొడుకు నిరాదరిస్తున్నాడని సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్‌ను ఆశ్రయించిన వృద్ధురాలు

**సూర్య జగిత్యాల అర్బన్**



పెగడపల్లి మండలం లింగాపురం గ్రామానికి చెందిన గాజుల శంకరవ్వ(76) అనే వృద్ధురాలిని కన్న కొడుకున్నా అతను నిరాదరిస్తూ పోషణ, వైద్య ఖర్చులు పెట్టక పోవడంతో ఆనారోగ్యంతో బాధపడుతున్న పరిస్థితిలో జగిత్యాలకు వచ్చి సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు,న్యాయవాది హరి ఆశోక్ కుమార్‌ను ఆశ్రయించింది. తన కొడుకు, కోడలు తన ఇంటిలోనే ఉంటూ పోషణ,వైద్యఖర్చులు పెట్టడం లేదని, పైగా తననే తన ఇంటిలో నుంచి వెళ్లి పోవాలని ప్రతి రోజు తిడుతూ,చేయి చేసుకుంటున్నారని, మరణించిన తన భర్త పేరు మీద పట్టా భూమి 0.28 గుంటలు అక్రమంగా పట్టా చేసుకున్నాడని రోదిస్తూ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆర్డీవో మధుసూదన్‌కు ఫిర్యాదు చేయగా ఆమె కొడుకు,కోడలుపై వయోవృద్ధుల రక్షణ చట్టం సెక్షన్ 2(బి), సెక్షన్ 4,(1), సెక్షన్ 24ల కింద కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి తఫజుల్ హుస్సేన్, తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,కోశాధికారి వెల్ములప్రకాష్ రావు,కండ్లే గంగాధర్, పబ్బా శివానందం, తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రతి శుక్రవారం కుంకుమార్చన

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల పట్టణంలో అరవింద నగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి, శివ పంచాయతన, లలితా మాత దేవాలయంలో దసరా శరన్నవరాత్రులలో పంచలోహా శ్రీ చక్రం ప్రముఖ పౌరాణిక, జ్యోతిష్య, వేద పండితులు శ్రీమాన్ నంబి వేణు గోపాల ఆచార్య కౌశికచే స్థాపించగా, ఇక నుండి ప్రతి శుక్రవారం మాతలచే సామూహిక కుంకుమ పూజలు చేయడానికి ఆలయ నిర్వాహకులు నిశ్చయించినట్టు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇక నుండి ప్రతి శుక్రవారం ఆలయంలో కుంకుమ పూజలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు వివరించారు.

# పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

## - అదే జరిగితే కాంగ్రెస్ భరతం పడతాం - స్కాలరుషిప్పులు విడుదల చేయాలని ఏబివిపి రాస్తారోకో

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెండింగులో ఉన్న రూ.7వేల 5వందలకోట్ల ఫీజు రీ ఎంబర్సుమెంటు స్కాలరుషిప్పులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో గురువారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ, యేళ్ళ తరబడిగా ఫీజు రీ ఈంబర్సుమెంటు, స్కాలరుషిప్పులు విడుదల చేయని కారణంగా విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి యేదాది కావొస్తున్నా పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. రీఎంబరుమెంట్, స్కాలరుషిప్పులు విద్యార్థుల హక్కని, వాటిని ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తోందని ధ్వజమెత్తారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా, విద్యవ్యవస్థ తీరు మారడం లేదని నిస్సహాయత వ్యక్త పరిచారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఒకవేళ ప్రభుత్వ ఉద్దేశ్యం అదే అయితే గనక కాంగ్రెస్ భరత పడతామని హెచ్చరించారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలాదిమంది విద్యార్థులు స్కాలరుషిప్పుల కోసం వేచిచూస్తున్నారని వారందరి ఊసుకు కాంగ్రెస్ నేతలకు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ పాఠశాలలంటూ, యూనివర్సిటీలంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుందని ఆక్షేపించారు. ప్రభుత్వం వెంటనే స్కాలరుషిప్పులు, ఫీజు రీఎంబర్సుమెంటు విడుదల చేయని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు స్పష్టంచేశారు. ఈ ఆందోళనలో విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీపతి సాయితేజ, అజయ్, ఎస్ఎఫ్ఎస్ జిల్లా కన్వీనర్ ఓమేష్, ఎస్ఎఫ్డి జిల్లా కన్వీనర్ రిషి, నగర కార్యదర్శులు అరవింద్, వంశీ నాయకులు సందీప్, గణేష్, విక్రాంత్ దినేష్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

**భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్**

ఏబివిపి రాస్తారోకోతో కమాన్ వద్ద ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. దీంతో విద్యార్థులు పోలీసులకు మధ్య కాసేపు తోపులాట జరిగింది. పోలీసులు బుజ్జగించడంతో విద్యార్థులు శాంతించారు. అనతరం ఇరువైపుల నిలిచిపోయిన ట్రాఫికును పోలీసులు క్రమబద్దీకరించారు.

# మంత్రి శ్రీధర్ బాబుతో నియోజకవర్గం అభివృద్ధి

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోనే మంథని నియోజకవర్గంలో పాటు తెలంగాణ రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు పట్ల మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కమాన్ పూర్ మండలం లోని పలు అభివృద్ధి పనులకు పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ నిధుల కింద నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నిధులు మంజూరు చేయించిన ఐటీ శాఖా మంత్రి శ్రీధర్ బాబుకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి కృతజ్ఞతలు తెలియజేశారు. మండల కేంద్రం నుండి పెంచికల్ పేట డబుల్ రోడ్డు ఏర్పాటు కోసం రూ. 4 కోట్లు, రాజాపూర్ మంగపేట బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 3. కోట్లు నిధులు మంజూరయ్యాయని వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రాజాపూర్ మంగపేట బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం పట్ల కిష్టం పల్లె, రాజాపూర్ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మంథని అభివృద్ధి పదంలో దూసుకు పోతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మంథని నియోజకవర్గం కేవలం శ్రీధర్ బాబు తోనే అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని గత పది సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కుంటు పడిపోయిందని అన్నారు. కమాన్ పూర్ మండలానికి రూ.7 కోట్ల నిధులు విడుదల చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు నియోజకవర్గ ప్రజలు కమాన్ పూర్ మండల ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వే చేయలేం

## - కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన ఏ ఈ ఓ లు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



డిజిటల్ క్రాప్ సర్వే చేయడం పని భారం అవుతుందని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు వినతి పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుగా వచ్చిన డిజిటల్ క్రాప్ సర్వేను అన్ని రాష్ట్రాలలో మాదిరిగా మన తెలంగాణ లో కూడా ప్రైవేటు ఏజెన్సీకి ఇచ్చి చెపించాలి, అలాగే పైలట్ ప్రాజెక్టు లో భాగంగా మన జిల్లా లో కమాన్ పూర్ మండలంలో గత 2 సీజన్‌లలో ఇద్దరు చేయాల్సిన డిజిటల్ క్రాప్ సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి కాకపోవడం వలన ఇంకో 20 మందిని అదనంగా నియమించిన తరువాత 3 నెలల్లో ఈ సర్వే పూర్తి అయింది. ఐతే ప్రస్తుతం మాత్రం రాష్ట్రం మొత్తం ఉన్న ఏ ఈ ఓలు ఈ సర్వే చేయాలి అని సెప్టెంబర్ 19న ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ఈ సర్వే అనేది ఒక ఏ ఈ ఓ కె తమకు ఉన్న 5000 నుండి 8000 ఎకరాలను చేయడం అసాధ్యం అలాగే ప్రాణ నష్టంతో కూడిన పనిగా భావించి రాష్ట్రంలో ఎవరు చేయడం లేదని వాపోయారు .సెప్టెంబర్ 25 నుండి ఏ ఈ ఓ లు మిగితా విధులు అన్ని నిర్వహిస్తున్న కూడా గైర్హాజరు గా వేసి పంపిస్తున్నారు. అలాగే గత 5 రోజులుగా ఔట్ సోర్సింగ్ (పొరుగు సేవల) ఏ ఈ ఓ లను ఈ డి సి ఎస్ అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకొని సర్వే చేయకుంటే విధుల నుండి తొలగిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి చెప్పడం వలన ఏ ఈ ఓ లు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. కాబట్టి ఈ అసాధ్యం అయిన పనిని వీలైనంత తొందరగా మిగితా రాష్ట్రాల లో లాగా ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించాలని ఏ ఈ ఓలు విన్నవించారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షుడు ప్రకాష్, వ్యవసాయ ఆధికారులు ప్రమోద్,శ్రీకాంత్, నాగార్జున, సతీష్,రామకృష్ణ అలాగే ఏ ఈ ఓ ల జె ఏ సి అధ్యక్షుడు వినయ్ కుమార్, ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అన్నయ్య గౌడ్

## - హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన అన్నయ్య గౌడ్ నియామకం పట్ల పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేన సురేష్ గౌడ్, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, బండారి సునీల్ గౌడ్, దొడ్డుపల్లి జగదీష్, నెత్తెట్ల కుమార్, నాంసాని శ్రీనివాస్, తూముల మహేష్, పెద్దపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు రేగుంట సురేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉపాధ్యక్షులుగా రవి

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



మండల కేంద్రమైన కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, ఆర్ఎంపీ వైద్యులు జనగామ రవి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆ శాఖ చైర్మన్ చీమ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఎన్నికైన జనగామ రవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సమస్యల కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఉద్యమకారులందరికీ అందుబాటులో ఉంటానన్నారు.తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం, డిమాండ్ల సాధన కోసం కృషి చేస్తానని జనగామ రవి అన్నారు. మండల ప్రజలకు సుపరిచితులైన ఆర్ఎంపి వైద్యులు, మాజీ ఎంపీటీసీ జనగామ రవి ఎంపిక పట్ల పలువురు తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి

## - జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



జాబు కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకంలో పని కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్ అన్నారు. మండలంలోని బొంపల్లి గ్రామంలో 2025-2026 సంవత్సరంలో చేపట్టబోవు ఉపాది హామీ పనుల గుర్తింపుకు సంబంధించి ఏర్పాటు చేసిన గ్రామసభకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ పథకంలో పొందుపరిచిన పనుల గురించి రైతులతో కూలీలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్, పంచాయితీ సెక్రటరీ సంపత్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రామ్మూర్తి గ్రామ స్థాయి ఉద్యోగులు, గ్రామ ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారుల కృషితో లేత్ మిషన్లు పునఃప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్టులో గత కొన్ని నెలలుగా నిలిచిన లేత్ మిషన్లు ఎట్టకేలకు శుక్రవారం ప్రారంభమయ్యాయి. టర్నర్లు లేకపోవడంతో ఈ ప్రాజెక్టు కు కేటాయించాలని జీఎం నరేంద్ర సుధాకర్ రావు,ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల.రాధాకృష్ణలు ఉన్నతాధికారులతో మాట్లాడారు. వీరి కృషి మూలంగా టర్నర్ లు బండి నితిన్, నూకం రాజేష్‌లను ఇక్కడ నియమించారు. టర్నర్లను నియమించడానికి కృషిచేసిన జీఎం నరేంద్ర సుధాకర్ రావుకు, ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణకు, ఐఈడీ ఇంజనీర్ చంద్రశేఖర్‌కు, బదిలీపై వెళ్లిన ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్. శ్రీనివాసరావుకు స్థానిక ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. మిషన్ ప్రారంభ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ ఏ.ఉదయ్ భాస్కర్, హెచ్ ఓ డి జీ.వి.సత్యనారాయణ, అధికారులు అజీజ్, రవీందర్, సూపర్ వైజర్‌లు జక్కుల దామోదర్ రావు, ఆర్.రాజేందర్, కాంతాల కిషన్ రెడ్డి పాలుగొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని పెద్దపల్లి 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ తెలిపారు. వార్డు పరిధిలోని మజీద్ ఏరియాలో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. మురికి కాలువలో పూడికలను తొలగించారు. రోడ్లు, ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలను తొలగించి, క్లోరినేషన్ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సంపత్, అల్ల జావాన్ కనుకుంట్ల కరుణాకర్, సిబ్బంది ఈర్ల భూమయ్య, అసంపెల్లి ఎల్లమ్మ, జక్కేనపెల్లి అనంత, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామం సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని సెక్షన్ ఇంచార్జి ఒక ప్రకటనలో తెలిపారు. కమాన్‌పూర్ మరియు రొంపి కుంట సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల దృశ్య ఉదయం 9.00 గంటల నుండి 11.00 గంటల వరకు విద్యుత్‌కు ఏర్పడుతుందని పేర్కొన్నారు. దీంతో మండల కేంద్రంతో పాటు జూలపల్లి, పెంచికలపేట, గుండారం, రొంపికుంట, నాగారం, వీరపల్లి, గొల్లపల్లి, సిద్దిపల్లె, తదితర గ్రామాల్లో విద్యుత్ ప్రసారం నిలిచిపోతుందని పేర్కొన్నారు. కావున వినియోగదారులు సహకరించగలరని కోరారు.

# బుధవారం పేటలో ఉపాధి గ్రామ సభ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బుధవారం పేట గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఉపాధి హామీ గ్రామ సభ జరిగింది. ఉపాధి పనులకు సంబంధించి 2025-26 సంవత్సరానికి సంబంధించిన పనులను గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బద్రి శైలజా రాణి, టీఏ మల్క అఖిల, పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాప్ నిర్వహణకు వేలం వేసిన నలుగురిపై కేసు నమోదు

## - సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి



**సూర్య రాజన్న సిరిసిల్ల**

గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహించుకోవడానికి వేలంపాట నిర్వహించిన నలుగురిపై కేసు నమోదు చేసినట్టు సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని రాళ్లపేట గ్రామంలో మాజీ సర్పంచ్ బాలసాని పరశురాంతోపాటు బొద్దుల పరుశురాం, గౌర అంజయ్య, సోమ ఎల్లయ్య అనే వ్యక్తులు మద్యం అమ్మడానికి బెల్ట్ షాప్ నిర్వహణకు వేలంపాట నిర్వహించి 65 వేల రూపాయలకు గణాది శ్రీకాంత్ అనే వ్యక్తికి బెల్ట్ షాప్‌ని అప్పగించారని డిఎస్పి తెలిపారు. ఇందుకుగాను గణాది శ్రీకాంత్‌ను బెదిరించి అతని వద్ద 33 వేల రూపాయలు పెద్ద మనుషులు తీసుకొనీ మిగతావి ఇవ్వాలని డిమాండ్ చేశారని, గ్రామంలో గణాది శ్రీకాంత్ తప్ప మిగిలిన ఎవ్వరు బెల్ట్ షాప్ నిర్వహించవద్దని హెచ్చరికలు జారీ చేశారన్నారు. ఇతరులు బెల్ట్ షాప్ నిర్వహిస్తే వారికి 50 వేల జరిమానా విధిస్తామని హుకుం జారీ చేసిన బాలసాని పరశురాం, బొద్దుల పరుశురాం, గౌర అంజయ్య, సోమ ఎల్లయ్యలపై కేసు నమోదు చేసిపై ముగ్గరిని రిమాండ్‌కు తరలించామని, మరో వ్యక్తి సోమయ్య పరారీలో ఉన్నాడని డిఎస్పి తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి పేరిట నిబంధనలకు విరుద్ధంగా, చట్టవ్యతిరేకంగా వేలంపాటలు నిర్వహిస్తే చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాంటి సంఘటనలు దృష్టికి వస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలని ఆయన కోరారు.

# లేబర్ కార్డు ప్రయోజనాలు అందక ఇబ్బందులు

## - ఏఐటీయూసీ నాయకులు కడారి రాములు

**సూర్య వేములవాడ**

లేబర్ కార్డు ప్రయోజనాలు అందక అర్హులు ఇబ్బందులు పడుతున్నారని ఏఐటీయూసీ నాయకులు కడారి రాములు అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ఏఐటీయూసీ భవన్ సుభాష్ నగర్ లోని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల లేబర్ కార్డుల ఆన్లైన్‌లో రెండు నెలలుగా సైట్ ఓపెన్ కాకపోవడంతో నూతన లేబర్ కార్డులు, కార్మికులకు అందే బెనిఫిట్స్ అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. పెండింగ్ ఫైల్స్ క్లియర్ కాక ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. వెంటనే




ఆన్లైన్ ప్రారంభించి, భవన నిర్మాణ కార్మికులకు థంబ్ సిస్టం రద్దు చేయాలని, నూతన లేబర్ కార్డులు అందించాలని,55 సంవత్సరాల కార్మికులకు 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని కోరారు. వేములవాడ, సిరిసిల్ల ప్రాణతంలో ఇసుక లేక, మొరం లేక కార్మికులకు పనిదొరకాక ఇబ్బంది పడుతున్నారని ప్రతిరోజు ఇసుక పెర్మిషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రములో ఉన్న బీజేపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను ఎత్తివేసి 4 లేబర్ కోడ్ లుగా కుదించి 1996 లో సాధించుకున్న లేబర్ కార్డుల జీవో, ఎల్ఐసిలాంటి ప్రయివేటు సంస్థలకు కట్టబెట్టి కార్మికుల యొక్క పొట్టలు కొట్టే విధానం వెనక్కు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ రంగంలోనే లేబర్ కార్డుల వ్యవస్థ ఉండేలా చూడాలని,ఈశ్రం లాంటి కొత్త కొత్త కార్డుల పేరుతో కార్మికులను గందరగోళానికి గురి చేయవద్దని, కార్మిక సంక్షేమంలో సెస్ డబ్బులు ఇంటి పర్మిషన్లో 2% కార్మికులకు మాత్రమే ఉపయోగ పడేలా చూడాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. సోమవారంలోపు పరిస్కారం లభించని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాపనాటి రవి, శీలం నర్సయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 20 న ఆలయ్ బలయ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

## - మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి

**సూర్య, ఇల్లంతకుంట**



మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి సాయిరాం గార్డెన్‌లో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి మాజీ చైర్మన్ రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో ఈనెల 20న ఉదయం10 గంటల నుంచి అలయ్ బలయ్, ధూం ధామ్ సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల నసమావేశంలో సిద్ధం వేణు,పల్లె నర్సింహారెడ్డిలు మాట్లాడుతూ రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో జరగబోయే అలయ్ బలయ్ కార్యక్రమానికి మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావులు హాజరు కాబోతున్నట్లు తెలిపారు. అలయ్ బలయ్ కార్యక్రమానికి ఇల్లంతకుంట మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ ఉప సర్పంచ్‌లు, మాజీ డైరెక్టర్‌లు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు,బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు అందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య యాదవ్, మోహన్ రావు, మెరుగు రాజు గౌడ్, ఎంద్ర చందన్, ఓర్పుల రాములు యాదవ్, కూనబోయిన రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి

**సూర్య చందుర్తి**





చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం రోజున మండల విద్యాధికారి వి.వినయ్ కుమర్ సందర్శించి పాఠశాలలోని రికార్డులు పరిశీలించారు ఉపాధ్యాయుల భోదనతీరును విద్యార్థుల పఠనా శక్తిని అన్ని తరగతులలోకెల్లి పరిశీలించి తగు సలహాలు సూచనలు చేషారు మధ్యాహ్న భోజనంను పరిశుభ్రంగా అందించాలని పాఠశాల ఆవరణను పిల్లల వాష్ రూమ్ లను స్కావేంజర్ల సహాయంతో పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచన చేషారు. విద్యార్థులు ప్రతినిత్యం పాఠశాలకు హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు పిల్లలను మోటివేట్ చేయాలని అన్నారు. గ్రంథాలయ పుస్తకాలను ఉపయోగించి విధ్యార్తుల పఠనాశక్తిని సృజనాత్మకతను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ ఉపాధ్యాయులు న్యాతరి నాగమణి చింతల హరిష్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కందికట్కూరులో బిజెపి సభ్యత్వ నమోదు

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని కంది కట్కూర్ గ్రామంలో మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఇన్చార్జ్ కరివేద మహిపాల్ రెడ్డి విశిష్ట అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా పరిశీలకులు ఏలేటి చంద్రా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జ కరివేల మైపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని బూతులలో ప్రతి బూతుకు 300 సభ్యత్వం చేయాలని, ప్రతి ఇంటికి పోయి ఎక్కువ సభ్యత్వాలు నమోదు చేసి బిజెపి పార్టీ ప్రతిష్టకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూముల ప్రశాంత్,మండల నాయకులు తాళ్లపల్లి కిషన్, భూమాల అనిల్, చదవాల రవి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిపై దాడి చేసిన శ్రీ చైతన్య యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి

## - ఏబీవీపీ ఆధ్వర్యంలో డీఈవోకు వినతి

**సూర్య వేములవాడ**



విద్యార్థిపై దాడి చేసిన శ్రీ చైతన్య యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాలలో విద్యార్థిని ఉపాధ్యాయుడు చెవిపై కొట్టడంతో విద్యార్థి కర్ణభేరి రంధ్రం పడి హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. నిబంధనలకు వ్యతిరేకంగా సెల్లార్ బిల్డింగ్ చీకటి గదిలో ఎలాంటి సేఫ్టీ రూల్స్, నిబంధనలకు విరుద్ధంగా విద్యాలయాలను నడిపిస్తూ లాభాపేక్షనే లక్ష్యంగా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను నడిపిస్తున్నారని, ప్రైవేట్ విద్యా సంస్థలను నడిపిస్తున్నారన్నారు. ఇప్పటికైనా స్పందించి శ్రీ చైతన్య పాఠశాలపై, మేనేజ్మెంట్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జిల్లాలో అనేక పాఠశాలలు ఇలానే ఉన్నాయని, ఇతర పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్, జిల్లా కన్వీనర్ లోప్పెల్లి రాజు రావు, లా ఫోరమ్ విభాగ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్, ఎల్లగందుల శ్రీనివాస్, గూట్ల రాహుల్ పాల్గొన్నారు.

# స్వగ్రామం చేరిన వలస జీవి మృతదేహం

**సూర్య గంభీరావుపేట**





గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన పెంటం దేవయ్య బతుకుదెరువు కోసం ఆగస్టులో దుబాయ్ వెళ్లగా వెళ్లిన మూడు రోజులకే హార్ట్ ఎటాక్‌తో పెంటం దేవయ్య మృతి చెందాడని తెలియడంతో, కుటుంబ సభ్యులు కన్నీటి పర్వతమయ్యారు మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు. చనిపోయిన విషయాన్ని కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు తెలియజేయగా వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ఇండియన్ ఏంబసికి ఫోన్ చేసి త్వరగా మృతదేహాన్ని ఇండియాకు పంపించాలని కోరారు. దీనికి స్పందించిన దుబాయ్ ఇండియన్ ఎంబసీ మృతదేహాన్ని శుక్రవారం రోజున ఇండియాకు పంపించారు. మృతదేహాన్ని ఎయిర్ పోర్ట్ నుండి స్వగ్రామంకు అంబులెన్స్‌లో తీసుకువచ్చారు. మృతదేహాన్ని చూసిన కుటుంబ సభ్యులు బంధువులు కన్నీటి పర్వంతమయ్యారు. కుటుంబ సభ్యులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# గ్రామపంచాయతీ స్థలం నుండి బెల్టు షాపును తొలగించండి

**సూర్య గంభీరావుపేట**



నర్మాల గ్రామపంచాయతీకి సంబంధించిన స్థలంలో నుండి బెల్టు షాపును వెంటనే తొలగించాలని మాజీ సర్పంచ్ ధ్యానబోయిన అంజయ్య డిమాండ్ చేశారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామ పంచాయితీ భవనం, మహిళా సమాఖ్య భవనం దగ్గరలో బెల్ట్ షాపు నిర్వహించడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. గ్రామపంచాయతీ స్థలంలో బెల్ట్ షాపు నిర్వహించటం వలన గ్రామపంచాయతీ అధికారులే ప్రోత్సహించినట్టు అవుతుందని అన్నారు. గ్రామపంచాయతీ సెక్రెటరీకి బెల్టు షాపును వెంటనేఅక్కడి నుండి వెంటనే తొలగించాలని వినతిపత్రం అందజేశారు. బెల్టు షాపు నిర్వాహణపై స్పెషల్ ఆఫీసర్ నర్సింగ్, పంచాయతీ కార్యదర్శి రూతు లను వివరణ కోరగా బెల్ట్ షాపు నిర్వాహనకు గ్రామపంచాయతీ నుండి ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని తొలగించాలని చెప్పామని పేర్కొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## - ప్రారంభించిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ ప్రారంభించారు. కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఓ రామకృష్ణ తహసిల్దార్ భూపతి ఫ్యాక్స్ చైర్మన్ భూపతి సురేందర్ సెక్రటరీ రాజయ్య రైతులు ఉన్నారు.

# వాష్ రూమ్ లో నవజాత శిశువు లభ్యంపై వీడని మిస్టరీ

## - అధికారుల విచారణ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వాష్ రూమ్ లో నవజాత శిశువు మృతదేహం గురువారం రాత్రి లభ్యమైన సంఘటనపై మిస్టరీ వీడలేదు. ఈ విషయంపై శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా అధికారులు విచారణ జరిపారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రాత్రి ఎమర్జెన్సీ వార్డు పక్కన ఉన్న వాష్ రూమ్ లో నవజాత శిశువు మృతదేహం లభ్యమయింది. మృతదేహం ఉన్న విషయాన్ని బాత్రూం వెళ్లిన మహిళలు చూసి డ్యూటీ డాక్టర్ రమేష్ కు ఫిర్యాదు చేయడంతో ఆయన సూప రిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డికి, ఆర్ఎంఓ సుధాకర్ రావు లతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆసుపత్రికి వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.



**సంఘటనపై వైద్యాధికారుల విచారణ....**



గురువారం రాత్రి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వాష్ రూమ్ లో నవజాత శిశువు మృతదేహం లభ్యం కావడంపై శుక్రవారం డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఆఫ్ హాస్పటల్ సర్వీసెస్ చంద్రశేఖర్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి ఆసుపత్రి లోని వైద్యులను, సిబ్బందిని, అధికారులను విచారణ జరిపారు. వారి విచారణలో స్పష్టమైన విషయం బయటపడకపోవడంతో పోలీసులకు సిసి ఫుటేజ్ తో ఫిర్యాదు చేశారు. పోలీసుల విచారణలో నిజానిజాలు తెలియాల్సి ఉంది.

**వీడని మిస్టరీ....**

హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో వాష్ రూమ్ లో నవజాత శిశువు మృతదేహం లభ్యం కావడంపై మిస్టరీ విడలేదు. తమకు ఈ సంఘటనతో ఎలాంటి సంబంధం లేదని ఆసుపత్రి వర్గాలు అంటుండగా, బయటి నుండి వచ్చి ఆసుపత్రిలో మృతదేహాన్ని వేసే అవసరం ఎవరికి ఉంటుందని పలువురు ప్రశ్నిస్తున్నారు.... ఆసుపత్రిని బదనాం చేయడానికి కొంత మంది ప్రయత్నం చేస్తున్నారని వైద్యులంటుండగా ఆసుపత్రిలో సరైన నిర్వహణ లేక ప్రజలు ఇబ్బం ది పడుతున్నారని, వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో సీసీ కెమెరాలు ఉండగా బయట నుండి వచ్చి ఆసుపత్రిలో మృతదేహాన్ని వేస్తే వెంటనే దానిని క్షణాల్లో గుర్తించే అవకాశం ఉంటుంది అయినప్పటికీ మృతదేహాన్ని బయట నుండి తెచ్చి ఆసుపత్రి వాష్ రూమ్ లో వేసే ధైర్యం ఎవరికి ఉంటుంది అన్న ప్రశ్నకు జవాబు దొరకడం లేదు. ఈ వ్యవహారంలో ఆసుపత్రిలోని కొంతమంది వ్యక్తుల ప్రమేయం ఉందని బయట ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా పోలీసుల విచారణలో నిజాలు బయటపడే అవకాశం ఉంది.

# ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య వీర్నపల్లి**

ధాన్యం కొనుగోలు కేంద్రాల లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం లాల్ సింగ్ తండా, వన్ పల్లి, గ్రామలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.వరి కొనుగోలు మరియు లోడింగ్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, ఎప్పటికప్పుడు అలస్యం జరగకుండా ట్యాబ్ ఎంట్రీలు జరగాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యాన్ని తీసుకువచ్చిన రైతులకు, ఎలాంటి ఇబ్బందులు రాకుండా, సజావుగా కొనుగోలు ప్రకీయా పూర్తి చేయాలని, రైతులకు ఇబ్బందులు గురిచేసిన వారు చర్యలకు



బాద్యులవుతారని హెచ్చరించారు.వాతావరణంలో మార్పులు అకాల వర్షాబావ పరిస్థితులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోని, దాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతుల సమస్యలు తెలుసుకోవడం కోసమే సెంటర్లను స్వయంగా తనిఖీ చేసి వెంటనే పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల ద్వారా కొనుగోలు కేంద్రాలకు వచ్చే దాన్యం నాణ్యత పరిమాణాలను, తేమశాతం పరిశీలించి, వ్యవసాయ శాఖ అధికారుల దృవీకరించిన దాన్యాన్ని, టోకెన్ పద్ధతి ప్రకారం మాత్రమే కొనుగోలు చేయాలని కేంద్ర నిర్వహకులను, అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలను ఏ విధంగా పాటిస్తూ న్నారు, ఎంత విలువ గల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుంది వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలును వెంటనే తరలించాలని, తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీఏ పీడీ శేషాద్రి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు, వైస్ చైర్మన్ లక్ష్మణ్, నాయకులు బొంగు తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## - మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య - మానకొండూర్ :**

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతుల అభివృద్ధికి విశాల సహకార పరపతి సంఘాలు ఎంతగానో ఉపయోగపడు తున్నాయని మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామంలో మానకొండూరు విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన 150 మెట్రిక్ టన్నుల గోదాముసు ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందిందన్నారు. స్థానికంగా ఉండని కుటుంబాలు, ఆన్లైన్ ప్రాబ్లం ఉన్న బ్యాంకుల ద్వారా కొందరికి ఇంకా



రుణమాఫీ కాలేదని తెలిపారు. రుణమాఫీ పై బీఆర్ఎస్ నాయకులు అసత్యపు ప్రచారం చేస్తున్నారని, ఎవరు కూడా ఆందోళనకు గురికావద్దన్నారు. రుణమాఫీ కాని రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తనకు మండలంలో రేషన్ కార్డు లేదని, తను ఏ రుణమాఫీ తీసుకోలేదని కావాలనే తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరి, మానకొండూర్ సొసైటీ అధ్యక్షులు నల్ల గోవిందరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రాచారి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి,సీఈఓ లక్ష్మారెడ్డి, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బోళ్ల మురలీధర్,సొసైటీ డైరెక్టర్లు వాల అంజుత్ రావు,మీసా సత్యనారాయణ, సుధారాణి, కుర్ర వెంకటస్వామి, మాడ తిరుపతిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం..

## - బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య గంభీరావుపేట**



శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్స వాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి రథాన్ని లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఆ స్వామి వారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం పై శ్రీవారిని పురవీధుల గుండా ఊరేగించారు. రథోత్సవం ముందు భజన కీర్తనలు కోలాటాలు డీజే పాటలతో చిన్నారుల నృత్యాలు చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు. స్వామివారిని దర్శించుకు నేందుకు పెద్ద ఎత్తున మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి కట్నకానుకలు సమర్పించారు.గోవింద నామస్మరణతో ఆ ప్రాంతమంత మారు మోగింది. న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు,సెస్ చెర్మన్ చిక్కాల రామారావు తోట ఆగయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మార్కెట్ కమిటీ చైర్మన్ క్కోరి శెట్టి విజయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి పలువురు నాయకులు వేద పండితులు గోపి శర్మ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ పాపారావు వైస్ చైర్మన్ జోగు సురేష్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎల్ ఆర్ ఎస్ సర్వే జరుగుతున్న ప్లాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్.

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తులసి నగర్ లో జరుగుతున్న ఎల్ ఆర్ ఎస్ ఫ్లాట్ల క్రమబద్ధీకరణ సరళిని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ తో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శిఖం భూముల్లో లేని ఫ్లాట్ల ను, రెవెన్యూ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేని ప్లాట్లను రెగ్యులరైజ్ క్రమబద్ధీకరణ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో , మధు సుదన్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, మున్సిపల్, రెవెన్యూ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టబద్రుల సంక్షేమానికి కృషి

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పట్టభద్రుల సంక్షేమమే తన ప్రధాన కర్తవ్యమని, యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తను రానున్నటువంటి కరీంనగర్–అదిలాబాద్– నిజామాబాద్– మెదక్ పట్టబద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలలో బరిలో ఉంటున్నానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ ఛైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అలుగునూర్, తిమ్మాపూర్, ఎల్ఎం డి కాలనీ లోని వివిధ విద్యాసంస్థలను సందర్శించిన భాగంగా నిర్వహించి నటువంటి ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పట్టభద్రులకు అన్ని రంగాలలో ప్రాధాన్యం వచ్చే విధంగా కృషి చేస్తా నని మరియు పోటీ పరీక్షల సందర్భంగా అండగా ఉండి వారికి సముచిత స్థానం కల్పించడమే కాకుండా వారి సమస్యల పరిష్కారానికి గొప్ప వారి దిగా ఉంటానని తెలుపుతూ రానున్నటువంటి పట్టబద్రుల ఎన్నికలలో అతి కీలకమైనటువంటి ఓటర్ నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని నిబద్ధత మరియు అంకిత భావం కలిగిన తనకు ఎన్నికలలో తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ సమావేశాలలో సంబంధిత విద్యా సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అక్రమంగా చొరబడి కూల్చివేతలకు పాల్పడితే చట్ట పరిధిలో శిక్షార్హులు

## -ఓల్డ్ అశోక థియేటర్ వేముల అశోక్

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలోని ఓల్డ్ అశోక థియేటర్ స్థలాన్ని చట్టబద్ధంగా లీజుకు తీసుకోవడం జరిగిందని, ఇట్టి లీజుకు సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తుందని, ఎవరైనా తాము ఉన్న ప్రాంతాల్లో అక్రమంగా చొరబడి కూల్చివేతలకు పాల్పడితే చట్ట పరిధిలో శిక్షార్హులు అవుతారని ఆ స్థలం లీజ్ హోల్డర్ వేముల అశోక్ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను నిర్వహిస్తున్న కూలర్ షాప్, పక్కన ఉన్న టిఫిన్ సెంటర్ తో పాటు 250x150 విస్తీర్ణంలో గల స్థలానికి కోర్టులో స్టేటస్ కో ఆర్డర్ ఉందని తెలిపారు. ఇట్టి స్థలంలోకి అక్రమంగా ప్రవేశించడం గాని, అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం గాని, ఇందులో ఉన్న నిర్మాణాలను కూల్చడం గాని, ఇంకే విధమైన చర్యలకు పాల్పడడం నేరం అవుతుందనే విషయాన్ని గమనించాలని కోరారు. మంగళవారం నాడు సాయంత్రం తమ దుకాణాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరిగిందని, ఇట్టి విషయాన్ని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను తాము నిలదీయగా నగర మేయర్ తొలగించమని చెప్పినట్లు వారు తెలపడం జరిగిందని చెప్పారు. ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తే తమకు ఎటువంటి ఆర్డర్స్ కూల్చివేయమని రాలేదని, విద్యుత్ సరఫరా నిలిపివేతపై విచారణ చేపడుతామని చెప్పినట్లు అశోక్ తెలిపారు. ఎవరైనా కూల్చివేతలకు పాల్పడితే ఏం చేయాలో తమకు తెలుసునని, ప్రశాంత వాతావరణంలో ఉన్న గోదావరిఖని పట్టణాన్ని రణరంగంగా మార్చేందుకు కొంతమంది నాయకులు చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తనపై లేనిపోని విధంగా కొంతమంది నాయకులు ఆరోపణలు చేయడం పూర్తిగా వాస్తవ దూరమని, చట్ట పరిధిలో తాను ఓల్డ్ అశోక థియేటర్ స్థలానికి లీజ్ హోల్డర్ ను అనే విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పేరుతో ప్రజలను అయోమయానికి గురిచేస్తూ అక్రమ కబ్జాలకు పాల్పడే వారి బాగోతాన్ని త్వరలోనే బట్టబయలు చేస్తామని, తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడాన్ని మానుకోవాలని, ఇతరుల కోసం తమను బలి చేయవద్దని వేముల అశోక్ కోరారు. అర్ధరాత్రి దొంగతనంగా వచ్చి కూల్చడం అనేది ఒక ఆటవికమైన చర్య అని, చట్టానికి ఎవరు అతీతులు కాదనే విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు. వారి నాయకుడు చెప్పాడని అనవసరంగా యువ నాయకులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, అధికారుల పేరుతో వచ్చి గతంలో కూల్చివేతలకు పాల్పడిన నాయకులు, మళ్లీ అదే విధంగా వచ్చి చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోందని, ఈసారి ఎవరిని కూడా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరైనా.. ఎంతటి వారైనా చట్టం ముందు అందరూ సమానమే అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, అనవసరంగా తమ ఆస్తులను కూల్చివేయాలని చూస్తే చట్టపరిధిలో వారు శిక్షార్హులు అవుతారని అశోక్ మరో మరో హెచ్చరించారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో డాక్టర్ జెవి.రాజు, శీలం శ్రీనివాస్, రాజ్ కుమార్, షకీర్ బాబా, నీరటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి డబల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలి

### -ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు వినతి పత్రం అందజేత

### - శివసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌటే గణేష్

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి డబల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు హైదరాబాద్ లో కొత్తపల్లి గ్రామానికి చెందిన శివసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌటే గణేష్ వినతి పత్రం అందజేశారు. గతంలో డబల్ రోడ్డు కొరకు ధర్నాలు రాస్తారోకోలు బిక్షాటనలు పాదయాత్రలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా డబల్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. కొత్తపల్లి గ్రామానికి డబల్ రోడ్డు కొరకు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారని, వెంటనే డబల్ రోడ్డుకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ శ్రీనివాస్ కుమార్దేవయ్య మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని 8 ఇంక్లైన్ కాలనీలోని సిఇఆర్ క్లబ్ నందు 20వ తేదీన నిర్వహించే ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డిజిఎం (పర్సనల్) %డ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మాతా రీసెర్చ్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంతో ఈ ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు.

# సిఎం, ప్రభుత్వ విప్ చిత్ర పటాలకు పాలాభిషేకం

**సూర్య - కథలాపూర్**



మండలంలో పలు అభివృద్ధి పను లకు నిధులు మంజూ రుకు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్ లు మాట్లాడుతూ మండలంలోని కోరుట్ల - వేముల వాడ రహదారి నుండి మోడల్ స్కూల్ వరకు రోడ్డు నిర్మానంకు రూ: కోటి ముప్పయి లక్షలు , దులూరు గ్రామం నుండి తక్కల్ల పల్లి మహాలక్ష్మి దేవాలయం మధ్యలో లో లెవెల్ వంతెన నిర్మాణం కు రూ: 85 లక్షలు నిధులు వెచ్చించినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మోడల్ స్కూల్ కు విద్యార్థులు వర్ష కాలంలో స్కూల్ కు వెళ్లాలంటే మోకాలు లోతు నీళ్ళలో నడుచుకుంటూ నాన అవస్థలు పడ్డారని అన్నారు . ఎన్ ఎస్ యూ ఐ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డు వేయాలంటూ ఎన్నోసార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేసిన పట్టించుకోలేదని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గోపిడి ధనంజయ రెడ్డి,ఆకుల సంతోష్,వెలిచాల సత్యనారాయణ, వేగ్యారపు శ్రీహరి,పూండ్ర నారాయణ రెడ్డి, పులి హరిప్రసాద్, జవ్వాజి చౌదరి,వర్ధినేని లింగారావ్, జవ్వాజి రవి, బైర మల్లేష్, లోక నర్సా రెడ్డి,ప%శీ%బాల శంకర్, కూన శ్రీనివాస్, బజాజ్ మహేష్, గడ్డం స్వామి రెడ్డి, గడ్డం చిన్నా రెడ్డి,కుంట రాజారెడ్డి,బోదాసు నర్సయ్య, వేముల కృష్ణ, కలిగోట సతీష్, కూన అశోక్, గోరేమియా తదితరులు ఉన్నారు.

# ధర్మసమాజ్ పార్టీ మహా సమ్మేళనం విజయవంతం చేయండి

### - రాష్ట్ర కార్యదర్శి గడ్డం హరీష్ గౌడ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

నవంబర్ మూడవ తేదిన హైదరాబాద్ లో జరుగబోయే ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహ సమ్మేళనం విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి గడ్డం హరీష్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమం లో ముఖ్య అతిథి గా రాష్ట్ర కార్యదర్శి గడ్డం హరీష్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ ఇంచార్జి చిలువేరు.శ్రీకాంత్ మహారాజ్ పాల్గొని మహా సమ్మేళనం విజయవంతం చేయాలని కోరారు. . ఈ కార్యక్రమంలో రీజియన్ ఇన్చార్జి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటి ఆదేశానుసారం జిల్లాకి ఇచ్చిన టార్గెట్ కి తగ్గట్టుగా అందరూ పనిలో ఉండాలని తెలియ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నాయకులు ఉపేంద్ర మహారాజ్, కోటేశ్ మహారాజ్, గంగరాజం మహారాజ్, నరేష్ మహారాజ్, కిషోర్ మహారాజ్, పోడేటి రమేష్, నర్సయ్య ముదిరాజ్, ప్రణీత్ మహారాజ్, నరేష్ మహరాజ్, విఘ్నేష్ మహారాజ్ పాల్గొన్నారు.



# కాటన్ పరిశ్రమకు చేయూతనివ్వండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్లాలోని కాటన్ వస్త్ర పరిశ్రమ, కాటన్ కార్మికులకు చేయూతనిచ్చి ఆకలి చావుల నుండి కాపాడాలని కరీంనగర్ జిల్లా సైజింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు శుక్రవారం చేనేత జౌళి శాఖ ఏడికి వినతిపత్రం ఇచ్చారు. కరీంనగర్ జిల్లా సైజింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సైజింగ్ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం తమకు చేయూత నివ్వాలని,త్వరలో ఇవ్వబోయే చీరల ఆర్డర్లు కాటన్ వస్త్ర పరిశ్రమకు ఇవ్వాలని చేనేత జోలి శాఖ ఏడి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సైజింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కిషోర్ మాట్లాడుతూ చేనేత వస్త్ర పరిశ్రమకు సిరిసిల్ల రెండవ భీమండిగా పేరుగాంచిందని సిరిసిల్లలో 30 సైజింగ్ లపై 3000 పవర్ లూమ్స్ ఉండేవన్నారు. అనుబంధంగా సైజింగ్,క్లాత్ డైనింగ్,పెట్టి కోట్స్ హమాలీ ట్రాన్స్పోర్ట్ ద్వారా వేలాది మంది ఉపాధి పొందినట్లు తెలిపారు .కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరలతో గత పది సంవత్సరాలు నుండి కాటన్ వస్త్ర పరిశ్రమకు మొండి చేయి చూపి సిరిసిల్ల లోని వేలాది మంది కాటన్ కార్మికులను రోడ్డుపాలు చేసిందన్నారు. ప్రస్తుతం సిరిసిల్లలో 10 సైజింగ్లు ఉన్నాయని పనులులేక వేల మంది కార్మికులు అడ్డమీది కూలీలుగా మారినట్లు తెలిపారు.కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రెండు చీరలలో ఒక చీర కాటన్,పాలిస్టర్ రెండుగా తయారు చేసుకోవడానికి ఇవ్వాలని తద్వారా కాటన్ పరిశ్రమ పునర్జీవం పోసుకు ంటుందని కిషోర్ తెలిపారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా అధ్యక్షుడు బొల్లాల కిషోర్,ప్రధాన కార్యదర్శి ఎలిగేటి రాము,సహాయ కార్యదర్శి పూరపాటి సతీష్ తదితరులు ఉన్నారు.

# కమాన్పూర్ మండలంలో నేడు విద్యుత్ అంతరాయం

**సూర్య కమాన్పూర్**

కమాన్పూర్ మండలం రొంపికుంట సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ కు అంతరాయముంటుందని సెక్షన్ ఇన్చార్జి తెలిపారు. కమాన్పూర్ రొంపికుంట సబ్ స్టేషన్లలో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ కు ఏర్పడుతుందన్నారు. కావున కమాన్పూర్ జూలపల్లి పెంచికలపేట గుండారం రొంపికుంట నాగారం వీరాపల్లి గొల్లపల్లి సిద్దిపల్లె తదితర గ్రామాల్లో విద్యుత్తుకు అంతరాయము ంటుందన్నారు.

# నేడు వివిధ ఆలయాలలో భజన మందిరాలకు భూమి పూజ.

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని వివిధ గ్రామాలలో గల దేవాలయాలలో నూతనంగా నిర్మించనున్న భజన మందిరాలకు శనివారం భూమి పూజ నిర్వహించనున్నట్లు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు.రాయికల్ మండలంలోని సింగారావుపేట ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద,రాయికల్ పట్టణంలోని నాగారం ఆంజనేయస్వామి ఆలయం వద్ద,మండలంలోని కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయం వద్ద నూతనంగా నిర్మించనున్న భజన మందిరాలకు భూమి పూజ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

**సూర్య పెగడపల్లి**



మండలంలోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఎట్టెం మల్లయ్య ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు ఎస్సై రవి కిరణ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి 10 గంటలకు మల్లయ్య ఇంటి సమీపంలో ఉన్నటువంటి నీటి బావిలో ప్రమాదవశాత్తు పడి నీటిలో మునిగి మృతి చెందగా, మృతుని భార్య ఎట్టెం లచ్చమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### - మాజీ సర్పంచుల జేఏసీ

**సూర్య సిరిసిల్ల టౌన్**

సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్లలో తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం నుండి రిలే నిరాహార దీక్షలను చేపట్టారు.మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ కు వినతిపత్రం ఇచ్చారు.అనంతరం నిరాహార దీక్షను కొనసాగించారు.ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ అధ్యక్షుడు అక్కినపల్లి కరుణాకర్ ఉపాధ్యక్షులు ఘనప శివజ్యోతి మాట్లాడుతూ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వం స్పందించి మాకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు మా పోరాటం ఆగదన్నారు.సర్పంచ్ల పై ప్రభుత్వాలకు చిన్న చూపు చూడడం సరికాదన్నారు.అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేశామని అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచుల బిల్లులు వెంటనే విడుదల చేయాలని వారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ల జేఏసీ ప్రధాన కార్యదర్శి తుమ్మ అంజయ్య, కార్యదర్శి కోల నరసయ్య,ఏనుగుల కేశవరావు, గాండ్ల సుమతి, తాడేపు ఎల్లం,వెంకట నరసింహ రెడ్డి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ పాలనలో అగ్రశిఖరాన విద్యావ్యవస్థ

## - సుంకె రవి శంకర్ మాజీ ఎమ్మెల్యే చొప్పదండి

**సూర్య కొత్తపల్లి/ గంగాధర**

కేసీఆర్ ప్రభుత్వం ఎంతో బలోపేతంగా నిర్మించి ఇచ్చిన గురుకుల వ్యవస్థను కనీసం నిర్వహించడం కూడా చేతకాని రేవంత్ సర్కార్.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం సిగ్గుచేటు అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ అన్నారు.గంగాధర లో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా 1000కి పైగా గురుకుల పాఠశాలలు, కళాశాలలు స్థాపించి.. సన్న బియ్యం అన్నంతో బువ్వ పెట్టి, ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి రూ. 1.20 లక్షలకు పైగా ఖర్చు చేసి.. సబ్బండ వర్గాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించింది బీఆర్ఎస్ సర్కార్.గురుకులాల్లో చదివిన పిల్లలు ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో సీట్లు సాధించారు, క్రీడల్లో కూడా రాణించి ఎన్నో పతాకాలు పొందారు.ఇవే కాకుండా కొన్ని వందల కొత్త ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలు కేసీఆర్ ప్రారంభించారు. కొత్త విశ్వవిద్యాలయాలు, ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలు ఏర్పాటు చేశారు.మన ఊరు–మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చేశారు.ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ద్వారా పేదింటి బిడ్డల విదేశీ విద్య కలను సాకారం చేశారు.దేశంలో మొట్టమొదటిసారి ప్రతీ జిల్లాకు ఒక ప్రభుత్వ



మెడికల్ కాలేజీని స్థాపించి.. వైద్య విద్యను సామాన్య ప్రజలకు చేరువ చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఇలా చెప్పుకుంటూ పోతే విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి కేసీఆర్ చేసిన కృషి అసామాన్యం. అయినా.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం కేసీఆర్ ప్రారంభించిన బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా ఆపేసిన అసమర్థ కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ పాలన గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు.మీకెలాగో కొత్తవి చేయడం చేతకాదు.. కనీసం ఉన్నవి చెడగొట్టకండి.అద్దె భవనాల్లో ఉన్న గురుకుల లకు ముందు అద్దె చెల్లించండి.. విద్యార్థుల జీవితాల తో చెలగాటం ఆడకండి అని తెలిపారు.

## నేడే కుంగ్ ఫు ఉచిత శిక్షణ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా జరిగే వారోత్సవాల్లో భాగంగా హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా 15 రోజుల పాటు కుంగ్ ఫు మాస్టర్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు నేడు సిరిసిల్లలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాపకులు కె. పున్నంచందర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధికా జైస్వాల్,జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీరాజం,డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ కమటం అంజయ్య హాజరౌతున్నట్లు తెలిపారు.

## బీజేపీ పార్టీ సభ్యత్వంలో పాల్గొన్న.. రాష్ట్ర కార్యదర్శి జాడి బాల్ రెడ్డి

**సూర్య బోయినపల్లి.**



బోయిన్ పల్లి మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో రెడ్ల వేణు రాజు ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శుక్రవారం నాడు బిజెపి రాష్ట్ర కార్యదర్శి జాడి బాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ అన్ని కులాల వారికి ప్రవేశపెట్టిన పథకాలను చూసి ఆ పథకాలను ప్రజలందరు వినియోగించుకోవాలని అన్నారు నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వం అన్ని వర్గాల ప్రజలకు బిజెపి సభ్యత్వ నమోదును చేయించాలని బూత్ అధ్యక్షులకు సూచనలు చేసినారు. బూతు అధ్యక్షులు సభ్యత్వాలు చేయాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు బూత్ అధ్యక్షులు రోడ్ల వేణి రాజు, కో కన్వీనర్ నరసింహ చారి ,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### -ప్రిన్సిపల్ వి విజయలక్ష్మి

**సూర్య గంభీరావుపేట**



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి విజయలక్ష్మి అన్నారు.స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోఆర్డినేటర్ పాక ధర్మపురి ఆధ్వర్యంలో శుక్రవారం కేజీ టు పీజీ విద్యా ప్రాంగణంలో క్రికెట్ పోటీలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తి ని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలి పారు.

## మహర్షిని సన్మానించి యూత్ సభ్యులు

**సూర్య మెట్‌పల్లి:-**



నిఖిల్ భరత్ హై స్కూల్ కరస్పాండెంట్ వి బీ.మహర్షి జన్మదినం సందర్భంగా పట్టణానికి చెందిన చంద్ర సేన యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ ఆధ్వర్యంలో సభ్యులు మహర్షిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బొడ్ల ఆనంద్, పింజారి హరీష్, తోట మధు, కొంద్ర అరుణ్, పిప్పెర రాజ్ కుమార్ ఉన్నారు.

## అయ్యప్ప మహా పాదయాత్ర చేస్తున్న స్వాములకు అన్నదానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




గురుస్వామి గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో శబరిమలకు బయలు దేరిన స్వాములకు బెజ్జంకి మండలం తోటపల్లి చెన్న కేశవ స్వామి ఆలయంలో జువ్వాడి వెంకటేశ్వర్లు జ్యోతి శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు డి.సంపత్ గురు స్వామి,బందరి శ్రవణ్ పటేల్,తన్నీరు భాస్కర్ రావు,బోయినపల్లి శ్రీనివాస్ రావు,ఉప్పరి అజయ్,జగన్ గురుస్వామి,నాగరాజు గురుస్వామి శిష్య బృందం పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సంజయ్ జన్మదిన వేడుకలు

**సూర్య మెట్‌పల్లి:-**



కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జన్మ దిన వేడుకలు బీ ఆర్ ఎస్ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ ను మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, సీనియర్ నాయకులు డాక్టర్ రణవేణి సత్యనారాయణ లు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ ంలో కౌన్సిలర్లు అంగడి పురుషోత్తం, బంగారు కాళ్ళ కిషోర్, మన్నె ఖాన్, గంగాధర్, నాయకులు ద్యావనపెల్లి రాజారాం, భీమనాతి సత్యనారాయణ, ఒజ్జల శ్రీనివాస్, మోరపు తేజ, సోమిరెడ్డి రఘు, బర్ల రమేష్, సంఘం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**సూర్య - కథలాపూర్**



మండలంలోని భూషణ్ రావు పేట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. వసుధ హాస్పిటల్ కోరుట్ల ఆధ్వర్యంలో స్త్రీ వైద్య నిపుణురాలు తాటిపాము ల సింధు నిర్వహించిన ఉచిత శిబిరంలో 146మంది స్త్రీలకు,25 మంది పురుషులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు.ఈ ఉచిత వైద్య శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన వైద్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, గ్రామ పెద్దలకు హాస్పిటల్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కూన సులోచన – శ్రీనివాస్,గడ్డం స్వామి రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొండ ఆంజనేయులు,గడ్డం చిన్న రెడ్డి, వాకిటి రాజరెడ్డి, హౌజుల మహేష్, మోహన్, అశోక్ తదితరులు ఉన్నారు.

## మండల కేంద్రంలో కోరుట్ల ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పుట్టినరోజు వేడుకలు బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకు ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్ది నేని నాగేశ్వర రావు, మాజీ ఎంపీటీసీ మామిడి పెల్లి రవి, సబ్బని గంగు, కల్లెడ శంకర్,రిక్కల సంజీవ్, ముస్కరి కిరణ్,నల్ల గంగారెడ్డి, వల్లకొండ ప్రసాద్, ధనుంజయ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## కుట్టుమిషన్లు పంపిణీ

**సూర్య మల్యాల**



మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో ఫాతిమా నగర్ ఆడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం 20 మంది మహిళలకు కుట్టు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు తో పాటు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. అనంతరం 50 మంది మహిళలకు నాలుగు రకాల పండ్ల మొక్కలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా లోహియా ఎడిబుల్ ఆయిల్ సీఈవో సిద్ధాంత్ లోహియా అదేవిధంగా ఆయిల్ ఫామ్ అడ్వైజర్( శాస్త్రవేత్త) డాక్టర్" రంగనాయకులు పలు అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ ప్రీతా మాట్లాడుతూమహిళలు ఎంచుకున్న రంగం ఏదైనా అందులో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాల్లో మహిళలు సత్తాచాటాలన్నారు.వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో మాజీ ఎం పి పి దొంగ అనందరెడ్డి, ఆయిల్ ఫామ్ మేనేజర్ విజయభారత్ అనిల్ కుమార్ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ సిస్టర్ దీప్తి, సిస్టర్ నవ్య, సిస్టర్ వెలాంగిని,సంస్థ ప్రతినిధులు మద్రి మల్లేశం, నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఐ కే పి సి సి ప్రభాకర్ ,సి ఏ రజినీ, తదితరులు పాల్గొన్నారు

## ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య మల్యాల ..**



కొండగట్టు దేవస్థానం వారి ఆధ్వర్యంలో శుక్రవారంకరీంనగర్ ఫార్చ్యూన్ మెడ్ కేర్ హాస్పిటల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 120 మంది ఆలయ ఉద్యోగులు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఈఓ రామక్రిష్ణ రావు, ఏఈఓ అంజయ్య డాక్టర్లు అబ్దుల్ రహమాన్,అర్షియా, అయేషా, క్యాంపు ఇంచార్జ్ గజవెల్లి గణేష్,ఆర్ ఎస్ పి రెడ్డి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ విముక్తి కోసం పోరాడిన యోధుడు కొమరం భీమ్

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని కొమరం భీం విగ్రహం వద్ద ఆదివాసి జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆత్రం రవీందర్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతు కొమురం భీమ్ తెలంగాణ విముక్తి కోసం,నైజాం కు వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజన ఉద్యమ నాయకుడు కొమరం భీమ్ అని ఆయన అన్నారు. ఆయన ఆదిలాబాద్ అడవులలో గోండు కుటుంబంలో జన్మించి,నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడారు అని ఆయన అన్నారు. అనంతరం ఆదివాసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆత్రం రవీందర్ మాట్లాడుతూ కొమురం భీమ్ అడవిని జీవన ఉపాధిగా చేసుకొని, అన్ని రకాల నిజాం అధికారాలను న్యాయస్థానాలు,చట్టాలు వ్యతిరేకంగా, నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టాడని,పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్ (భూమి. అడవి.నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి,వీరమరణం పొందారని,ఆయన పోరాట స్ఫూర్తిని యువతరం ఆదర్శంగా తీసుకొని సమాజ నిర్మాణానికి తోడ్పడాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ప్రమోద్,నాగేందర్,అభిలాష్, సతీష్,వి నోద్,మల్లేష్ పాల్గొన్నారు.

## గణితఫోరం రాష్ట్ర సలహాదారుగా రాంప్రసాద్

**సూర్య- కోరుట్ల**



తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర సలహాదారుగా కోరుట్ల పట్టణానికి చెందిన చౌడారపు రాంప్రసాద్ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు .అనంతరం ఆయన మాట్లాడుతూ గణిత ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు రాష్ట్ర కార్యవర్గంతో అందుబాటులో ఉంటానని, ప్రతి పాఠశాలలో గణిత లాబోరేటరీ కి ప్రభుత్వ నిధులు సమకూర్చాలని రాంప్రసాద్ తెలిపారు. ఈయన నియామకం పట్ల కోరుట్ల, కథలాపూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం ,మండల విద్యాధికారులు గంగుల నరేశం, లోకిని శ్రీనివాస్, దామోదర్ రెడ్డి ,బండారి మధు, జిల్లా సైన్స్ మాజీ అధికారి బాజోజి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఆనందరావు, మోటూరి రవీందర్ ,నోడల్ అధికారులు మార్గం రాజేందర్ ప్రసాద్, నల్ల శంకర్ ,కమ్మరపల్లి ఎంఈఓ ఆంధ్రయ్య ఆయనకు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస -కోనరావుపేట మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ లను ఆకస్మిక తనిఖీ**

**సూర్య కోనరావుపేట**

ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలోగల మోడల్ స్కూల్,జూనియర్ కాలేజీ లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు పాఠశాలలో,కాలేజీ లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వారిని అడుగగా, పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంటుతో ఇబ్బంది ఉందని చెప్పడంతో నూతన ప్లాంట్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. మోడల్ స్కూల్ కు బోర్ మోటార్,వంట గది షెడ్డు మంజూరు చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం సరైన సమయా నికి బస్సు లు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటూ బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పేర్కొన్నారు. మోడల్ స్కూల్



పరిసరాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను,కట్టెలను తొలగించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ,కళాశాలల్లో చదివే విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. పదవ తరగతిలో 10/10 సాధించాలని తెలిపారు. 10/10 సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సన్మానం చేపిస్తా నని తెలిపారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండల పరిధిలోని పంచాయతీ సెక్రటరీలు,స్పెషల్ ఆఫీసర్లతో, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏమైన సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.. ఇటీవల దసరా, బతుకమ్మ పండుగ విజయవంతంగా నిర్వహించడం పట్ల వారిని అభినందించారు.

**గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి**

గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, ఇన్చార్జిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆయా గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ,సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా ఉండేలా చూడాలని ప్రతి వీధులలో, ప్రధాన కూడళ్లలో వీధిలైట్ల వెలిగేల చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సూచనలను సలహాలు పాటిస్తూ ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు,ఎంపిడివో శ్రీనివాస్ మూర్తి,ఏఈ కల్పన,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్,జిల్లా కార్యదర్శి కచ్చకాయల ఎల్లయ్య,గొట్టే రుక్మిణి,శ్రీధర్,సదానందం, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువతను ఉత్సాహపరిచేందుకే క్రీడలు

**- డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు.**

**సూర్య మెట్‌పల్లి:-**



గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ఉత్సాహ వంతులను చేసేందుకు క్రీడలు దోహద పడతాయని డి.ఎస్.పి ఉమామ హేశ్వర రావు అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో సర్కిల్ పరిధిలోని పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా చదువుతోపాటు క్రీడలను అలవాటు చేసుకోవాలని. క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ లు చిరంజీవి, అనిల్, కిరణ్ కుమార్, రాజు, ప్రొబేషనరీ ఎస్సై సతీష్, ఆల్ రౌండర్ గంగాధర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూముల అవకతవకలపై విచారణ చేపట్టాలి

**- దళిత నాయకుల డిమాండ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ ఇంకా అధికారంలో ఉన్నట్లు చలామణి అవుతున్నారని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపిక ఇష్టమొచ్చినట్లు చేశారని దళిత సంఘాల నేతలు ఆరోపించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధితులతో కలిసి దళిత సంఘాల నేతలు మాట్లాడారు. అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిరుపేద దళితులకు వ్యవసాయ భూములు ఇచ్చిందని అప్పటి నుండి వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాల్ని గడుపుతున్నామని అన్నారు. తెలంగాణ వచ్చాక బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దళితుల భూములను లాక్కొని వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. దళితుల భూములు తీసుకున్న సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని హామీ ఇచ్చారని తీరా శాంతినగర్ బైపాస్ లో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను దళితులకు కాకుండా వేరే సామాజిక వర్గాలకు కేటాయిస్తూ మున్సిపల్ పాలకవర్గం ఏకపక్ష నిర్ణయం తీసుకుందన్నారు. దళితులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్లను వారికే కేటాయించాలని వారితో పాటు కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోయిన అందరికీ డబుల్ బెడ్రూలు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు.





## గన్నేరువరం గౌడ సంఘం అధ్యక్షునిగా బుర్ర తిరుపతి గౌడ్

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండల కేంద్రంలోని కౌండిన్య వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎలక్షన్ నిర్వహిం చారు. అధ్యక్షుని కోసం ఎన్నికలు నిర్వహించగా మొత్తం 108 మంది ఓటర్లు ఉండగా 99 మంది ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 91 శాతం ఓటర్ నమోదు కావడం జరిగింది. బుర్ర తిరుపతి గౌడ్ కి 52 ఓట్లు బుర్ర లక్ష్మీరాజం కి 47 ఓట్లు పోల్ కాగా ఐదు ఓట్లతో తేడాతో బుర్ర తిరుపతి గౌడ్ గెలుపు పొందారు. ఈ ఎలక్షన్ పురుషోత్తం కిషన్ బుర్ర రాజ్ కోటి ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన అధ్యక్షునిగా బుర్ర తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షునిగా బుర్ర తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బుర్ర శ్రీధర్ గౌడ్, కార్యనిర్వాహణ కార్యదర్శిగా బుర్ర శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా బుర్ర మల్లేశం గౌడ్, సహాయ కార్యదర్శిగా బుర్ర రాములు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిటీకి గౌడ సంఘం సభ్యులు సన్మానించారు. అనంతరం మాజీ కార్యవర్గం సభ్యులను నూతన కమిటీ మరియు గౌడ సంఘం వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బుర్ర రాజయ్య గౌడ్, బుర్ర లక్ష్మీరాజం గౌడ్, బుర్ర అంజయ్య గౌడ్, నాగుల కనకయ్య గౌడ్, బుర్ర మల్లేశం గౌడ్, మునిగాల పరశురాం గౌడ్,బుర్ర ముత్తయ్య గౌడ్, బుర్ర నర్సయ్య గౌడ్, కందల నర్సయ్య గౌడ్, బుర్ర జంపయ్య నర్సయ్య, బుర్ర శ్రీకాంత్ గౌడ్, ఇక్కుర్తి పరశురాం గౌడ్,బుర్ర మల్లయ్య గౌడ్,నల్లగొని మల్లయ్య, పాల్గొన్నారు.

## నిధుల మంజూరు పట్ల గ్రామస్తుల హర్షం

**సూర్య,రాయికల్**



మండలంలోని చింతలూరు గ్రామం గిరిజన తండాకు దాదాపు ఒక కిలోమీటర్ మేరకు రోడ్డు నిర్మాణానికై రూ.68 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అందుకు కృషిచేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లాల అంజిత్, మాజీ సర్పంచ్ ఓరుగంటి మోహన్ రావు,కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు బానోత్ రమేష్ నాయక్,కడ రాజేందర్ యాదవ్,పాల్య గంగాధర్, జాటోత్ బలరాం,జాటోత్ బాబురావు,ధరావత్ ప్రభాకర్, సుధా కర్, కృష్ణ చారి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

**సూర్య వీర్నపల్లి**



గర్జనపల్లి సబ్స్టేషన్ కరెంట్ ఆపరేటర్ భూక్యా రాజం అనారోగ్యం కారణం వల్ల చనిపోయాడు. భంగి రెడ్డి తండా (జవహర్ లాల్ నాయక్ తండా)చెందిన మృతునికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

## పత్తి రైతులకు మద్దతు ధర ఇవ్వాలి

**సూర్య కొత్తపల్లి**



పత్తి రైతులకు మద్దతు ధర ఇవ్వాలి అని రైతు సంఘం నాయకులు చిట్కూరి శ్రీనివాస్ ప్రభుత్వం ను కోరారు. పత్తి కి మద్దతు ధర లేక రైతులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు అని అన్నారు.

## నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని శ్రీ హనుమాన్ దేవాలయంకు నూతన ధర్మకర్తల మండలి నోటిఫికేషన్ ను దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశానుసారం శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆలయ ఈవో సుధాకర్ తెలిపారు. ఎవరైనా ఆసక్తి గల అభ్యర్థులు ధర్మకర్తల మండలి అప్లికేషన్ ఫారం నింపి 20 రోజుల లోగా సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ కి సమర్పించవలసిందిగా ఆయన కోరారు.

## వ్యాధులపై విద్యార్థినిలకు అవగాహనా సదస్సు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలకేంద్రంలో ని స్థానిక కస్తూరిభా గాంధీ బాలిక ల విద్యాలయం లోని విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ టిబి వ్యాధుల పట్ల అవగాహన సదస్సును శుక్రవారం పద్మపాని సొసైటీ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఐఇసి కంపెయిన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఇందులో సొసైటీ నుండి ఎన్జీవో సంజీవ్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ టీవీ వ్యాధుల పట్ల వాటి నివారణ మార్గాలను సూచిస్తూ అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్పనా 9 10 వ తరగతి విద్యార్థినిలు పాల్గొన్నారు



## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగపేటలో సిసి రోడ్డు నిర్మాణం కై కోటి 65 లక్షలు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల చిత్రపటాలకు గ్రామ ప్రజలు శుక్రవారం పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండ రామచంద్రారెడ్డి, కోనాపూర్ మాజీ సర్పంచ్ ఆకుల జమున రాజిరెడ్డి, రంగపేట మాజీ ఎంపీటీసీ సభ్యులు విమల సుధాకర్, ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామడుగు రవి, దుబ్బ రాజన్న ఆలయ ధర్మకర్త వాసం శ్రీనివాస్, పల్లపు నరేష్, ఏదుల శేఖర్, చిగుర్ల రెడ్డి, సారంగాపూర్ మండల్ సింగిల్ విండో మాజీ డైరెక్టర్ యగ్గె మల్లయ్య, శ్రీనివాస్, యూత్ నాయకులు దండవుల లవన్, సింగపూర్ కొమురయ్య, తుమ్మల విజయ్, పల్లపు శ్రీనివాస్, జక్కుల సాయికుమార్ పాల్గొన్నారు.

## గంజాయి కేసు లో వ్యక్తి అరెస్ట్

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం మల్యాల చర్చి వద్ద గతంలో గంజాయి తో పట్టుబడిన చేపూరి రోహన్ పై కేసు నమోదు చేసి రిమాండు కిపంపినట్లు చందుర్తి సి ఐ వెంకటేశ్వర్లు శుక్రవారం పాత్రక్యేల సమావేశం లో తెలిపారు ఇదే కేసు లో గల నేరస్తుడు లింగంపేట గ్రామానికి చెందిన మ్యాకల రాహుల్ అప్పటినుండి పరారి లో ఉండగాఅట్టి నేరస్తుడు శంషాబాద్ ఎయిర్పోర్ట్ నందు ఉన్నాడని సమాచారం మేరకు అతన్ని అరెస్ట్ చేసి రిమాండు కి పంపనైనది అని చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. యువత డ్రగ్స్ భారిన పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారనిజిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి అక్రమ గంజాయి రవాణాపై జిల్లాలో ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపడం జరుగుతుందని అయన తెలిపారు.

# సింగరేణిలో రెండు ఓపెన్ కాస్ట్‌లకు 5 స్టార్ రేటింగ్ అవార్డులు

**- ఘనత సాధించిన ఆర్జీ ఓసీపీ-1, జేకే ఓసీపీ-5**

**- న్యూఢిల్లీలో 21న అవార్డు ప్రధానం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో రెండు ఓపెన్ కాస్ట్ లకు 5 స్టార్ రేటింగ్ అవార్డు లభించింది. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1, జేకే ఓసీపీ-5 ప్రాజెక్టు లు ఈ ఘనత సాధించాయి. దేశంలో బొగ్గు గనులు & లిగ్నైట్ గనుల పనితీరును స్వీయ మూల్యాంకనం చేయడం, బొగ్గు & లిగ్నైట్ కోసం స్టార్ రేటింగ్ విధానం భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కోల్ చే రూపొందించబడింది. 01.04.2019 నుండి ఈ స్టార్ రేటింగ్ అమలు చేయబడుతున్నది. ముఖ్యంగా బొగ్గు గనుల కార్యకలాపాలు అనేక నియమాలు & నిబంధనలకు లోబడి ఉండాలని భావిస్తున్నారు. ఇవి ప్రధానంగా భద్రత, పర్యావరణం, ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాల పునరావాసం, కార్మికుల సంక్షేమం మొదలైన వాటికి సంబంధించినవి పరిగణనలోకి తీసుకుంటారు. అన్ని గనులు అన్ని నిబంధనలకు లోబడి ఉండాలని భావిస్తున్నప్పటికీ, వివిధ స్థాయిలలో కొన్ని వైరుధ్యాలు ఉన్నాయి. మైనింగ్ రంగం అభివృద్ధి చెందుతూ మరింత సమర్థవంతంగా అభివృద్ధి చెందుతోంది. సురక్షితమైన మైనింగ్ టెక్నిక్‌లు వస్తున్నాయి. కొన్ని గనులు ఉత్తమ పద్ధతులను అవలంబించడంలో మరికొన్నింటికి ముందున్నాయి. అలాగే వివిధ గనుల ఆర్థిక పనితీరును పరిగణనలోకి తీసుకుంటే గణనీయమైన వైవిధ్యం ఉంది. పైన పేర్కొన్న రంగాల పరంగా అత్యుత్తమ





ప్రదర్శనకారులనుగుర్తించడం, వారికి తగిన గుర్తింపు ఇవ్వడం చాలా ముఖ్యం. బొగ్గు గనుల స్టార్ రేటింగ్ కూడా అదే పని చేస్తుంది. దేశంలో కోల్ ఇండియా లో 158 అండర్ గ్రౌండ్ గనులు,174 ఓపెన్ కాస్ట్ లు,సింగరేణి లో 29 అండర్ గ్రౌండ్ లు, 19 ఓపెన్ కాస్ట్ లు, ఇతర కంపెనీలకు చెందిన ఎన్నో బొగ్గు గనులు ఉన్నాయి. వీటన్నింటినీ కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అధికారుల బృందం పరిశీలించి, వారు చెప్పిన,కేటాయించిన నిబంధనల ప్రకారం ఉంటే 5 స్టార్ రేటింగ్ కేటాయిస్తారు. దేశంలో 10 అండర్ గ్రౌండ్ లకు, 33 ఓపెన్ కాస్ట్ లకు ఈ 5 స్టార్ రేటింగ్ రాగ,సింగరేణి లో రెండు ఓసీపీ లకు ఫైవ్ స్టార్ రేటింగ్ రావడం విశేషం. 2022-23 పూర్తయిన సంవత్సరానికి, కోల్ కంట్రోలర్ సంస్థ యొక్క డిప్యూటీ డైరెక్టర్ భారత ప్రభుత్వ ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆఫీస్ వారు ఉత్తమ పనితీరు కనబరచిన గనులలో సింగరేణి నుంచి ఆర్జీ ఓసీపీ-1కు,ఇల్లందు డివిజన్ లోని జేకే ఓసీపీ-5 వ గనికి 5 స్టార్ రేటింగ్ ప్రకటించడం జరిగింది. సింగరేణి సంస్థలో ఉన్న అన్ని గనులు, ఓసీపీలలో ఓసీపీ-1కు మొత్తం 91 పాయింట్లు, జేకే ఓసీపీ-5 కు 91 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచాయి. ఈ రెండు గనుల ప్రాజెక్ట్ ఆఫీసర్ లు నలజల రాధా కృష్ణ ,అడపాల కృష్ణ మోహన్ రావు లు తెలిపారు. ఈ నెల 21వ తేదీన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి చే న్యూ డిల్లీ లో ఈ బహుమతి అవార్డులు ప్రధాన కార్యక్రమం ఉంటుంది. ఈ మూల్యాంకన లో గని కార్యకలాపాలు, పర్యావరణం, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక పనితీరు, ఆర్&ఆర్, ఉద్యోగి సంక్షేమం, రక్షణ మరియు ఉద్యోగ భద్రత వంటి ప్రమాణాలలో ఉత్తమ పనితీరు ను కనబరిచి 5 స్టార్ రేటింగ్ సాధించేందుకు కృషి చేసిన మేనేజర్, ఉద్యోగులను, సూపర్వైజర్ లను అధికారులను, సహకరించిన, యూనియన్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు ప్రాజెక్టు ఉద్యోగులకు సీ&ఎండీ నునవత్.బలరాం నాయక్, డైరెక్టర్-పా జీ. వెంకటేశ్వ ర్ రెడ్డి, డైరెక్టర్-(ఓపీ) డీ. సత్యనారాయణ రావు, అర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఎల్లందు జీఎం జాన్ ఆనంద్, ప్రాజెక్ట్ ఆఫీసర్‌లు నలజల రాధాకృష్ణ,అడపాల కృష్ణ మోహన్ రావులు అభినందనలు తెలిపారు.

## సుషి 700 మంది కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఎక్కడ ?

**- మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- ఆగ్రహం వెళ్లబుచ్చిన మాజీ ఎమ్మెల్యే పుట్ట**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్‌లో ఓబీ కంపెనీలలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు యాజమాన్యం బోనస్ చెల్లింపు లో వివక్షత చూపిందని పెద్దపల్లి మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆగ్రహం వెళ్లబుచ్చారు. సెంటినరీ కాలనీ రామగిరి అతిథి గృహం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్జీ-2 డివిజన్ ఓబీ పనులు నిర్వహించిన సుషి కంపెనీ లో 700 మంది కాంట్రాక్టు కార్మికులకు 36 రోజుల వేతనం తో పాటు లాభాల బోనస్ రూ.5000/- ఎగవేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచిన సంక్షేమం,అభివృద్ధి శూన్యం అని ఆరోపించారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాయ మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. మంథని లో శ్రీధర్ బాబు అనుచరుడు అయిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు తనకు చదువు రాదని ఆరోపించడం ఆయన అవివేక మన్నాడు. పెద్ద స్థాయి చదువుకున్నామనే చెప్పే అతను ఈ 700 మంది కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇప్పిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ల కంపెనీలు కాబట్టి శ్రీధర్ బాబు ఏమనలేక పోతున్నాడని ఆరోపించారు. మంథని లో పోలీసుల అండతో కేసులు పెడితే భయపడేది లేదని, అహంకారంతో ప్రభుత్వం సాగుతే ప్రజలు తిరుగుబాటు చేస్తారని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, తగరం శంకర్ లాల్, మ్యాదరబోయిన కుమార్, పట్టణ అధ్యక్షులు కాపురబోయిన భాస్కర్, దామెర శ్రీనివాస్, గాజుల ప్రసాద్, దేవా శ్రీనివాస్, బుర్ర శంకర్, రోడ్డ శ్రీనివాస్, సయిండ్ల సత్యనారాయణ, జాపతి శేఖర్, ఇరుగురాళ్ళ శ్రీనివాస్, కాట అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జంగిలి రమేష్ తల్లి అమృతమ్మ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. వారి కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జంగిలి సురేష్, జంగిలి శ్రీనివాస్, బిఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, తగరం శంకర్ లాల్, మ్యాదరబోయిన కుమార్, పాల్గొన్నారు.

## ఓసీపీ-2 ఘటనపై ముగ్గురు అధికారులకు షోకాజ్ నోటీసులు

**సూర్య, సెంటినరీ కాలనీ**







ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రమాద సంఘటనపై ముగ్గురు అధికారులకు హైదరాబాద్ రీజినల్-2 డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ అధికారి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 17.7.2024 రోజున భారీ గుంతలో వాటర్ పైప్ లైన్ రిపేర్ చేస్తుండగా, అది కూలి ఫిట్టర్ ఉప్పుల వెంకటేశ్వర్లు, జనరల్ మజ్దూర్ గాదం.విద్యాసాగర్ మృతి చెందారు. ఈ సంఘటనపై పలుమార్లు మైన్స్ సేఫ్టీ అధికారులు విచారణ జరిపారు. ఒక మీటరు పొడవు X 5.2 మీటర్ల ఎత్తు X 0.5 నుంచి 2 మీటర్ల అడ్డం తో ఉన్న నీటి పైపు లైన్ మట్టి గుంత లో ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా నలుగురు మనుషుల పనులు చేపట్టినట్లు గుర్తించారు. ఈ విషయంలో మైన్స్ సేఫ్టీ అధికారులు ఒక నిర్ణయానికి వచ్చి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఈ ప్రాజెక్ట్ లో మైనింగ్ సర్దార్‌లను,ఓవర్ మెన్ లను నియమించడంలో అప్పటి ఆపరేషన్ డైరెక్టర్ శ్రీనివాస్ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది. అదేవిధంగా ఈ పనులు చేస్తున్న సమయంలో ఏజెంట్ గా వ్యవహరిస్తున్న కుర్మా రాజేందర్, మేనేజర్ కె.వి.రామారావు లు రక్షణ చర్యలు చేపట్టడంలో విఫలమైనట్లు గుర్తించడం జరిగింది. వీరి ముగ్గురికి షోకాజ్ నోటీసులు జారీచేసి 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ అధికారి ఆదేశించారు.

## జిల్లా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షునిగా సాకేత్

**సూర్య, సెంటినరీ కాలనీ**



భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడిగా రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన ఇజ్జగిరి సాకేత్ ను భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ నియమించారు. విద్యార్థులు సమస్యల పట్ల తనవంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నా నియామకానికి కృషిచేసిన పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు, మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కు, పెద్దపల్లి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వేధింపులకు గురి చేస్తే భయపడకుండా ఫోన్ చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



మహిళలను విద్యార్థినులను ఆకతాయిలు వేధింపులకు గురి చేస్తే భయపడకుండా షీ-టీం లకు ఫోన్ చేయాలని షీ-టీం ఇన్చార్జి ఏఎస్ఐ మల్లన్న, షీ-టీం వుమెన్ పిసి స్నేహలతలు అన్నారు. శుక్రవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, జూలపల్లి లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు షీ-టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా షీ-టీం ఇంచార్జ ఏఎస్ఐ మల్లన్న మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్ లైన్ మోసాలపై, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్,ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ-టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్ లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఆకతాయిల నుంచి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ-టీం సిబ్బంది, సురేష్, స్నేహలత, భరోసా కో-ఆర్డినేటర్ అశ్రీత, భరోసా సిబ్బంది అస్మా, మాధవి, ప్రిన్సిపల్ విశ్వ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి పీఆర్ ఏ.ఈ గా వరలక్ష్మి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల పంచాయతీ రాజ్ ఏఈగా ఎం.వరలక్ష్మి శుక్రవారం ఎంపీడీఓ బ్రి. శైలజా రాణి ని కలిసి విధుల్లో చేరారు. ఈమె ముత్తారం మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న రవి కుమార్ భూపాలపల్లికి బదిలీపై వెళ్లారు.

## కేంద్ర ప్రభుత్వం పథకాల అమలు తీరు పరిశీలన

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని వేముల కుర్తిగ్రామాలలో శుక్రవారం జాతీయ బృందం నేషనల్ మానిటరింగ్ టీం సభ్యులు డాక్టర్ వి సుబ్రహ్మణ్యం రెడ్డి జయప్రకాష్ లిజైన్ శ్రీనివాస్ గ్రామాలకు రాగా వారిని తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయ ప్రకారంగా మహిళలు బతుకమ్మలను వచ్చి అధికారులకు స్వాగతం పలికారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరనములో బతుకమ్మ ఆడి అధికారులు సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు అమలు తీరును పరిశీలించారు. గ్రామాలలో వివరాలు సేకరించిన బృందం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పలు అంశాలను మహిళలకు వివరించారు .మహిళా సంఘాల ఆధ్వర్యంలో లోనులు తీసుకున్న వారిని పింఛన్లు వస్తున్న వారిని నేరుగా కలిసి వివరాలు సేకరించారు సేకరించారు. అనంతరం పలు సంక్షేమ పథకాలను ఉపయోగించి చేసిన అభివృద్ధి పనులు రికార్డులను వినియోగించి చేసిన అభివృద్ధి పనులను అధికారులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోపై సాంబశివ శాఖ ఐసీడీఎస్ సూపర్వైజర్ శోభ రాణి వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ ప్రత్యేక అధికారి అరుణ ఎమ్మెల్సీ కార్యదర్శులు దివాకర్ శ్రీకాంత్ పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చక్ర తీర్థానికి మాండవ్య నదికి చేరిన శ్రీవారు

**సూర్య సిరిసిల్ల టౌన్**





గోవింద నామస్మరణల మధ్య పెద్ద రథంపై పురవీధుల గుండా ఊరేగిన ఆ వైకుంఠ వాసుడు శుక్రవారం రోజున చక్ర తీర్థానికి మాండవ్య నది తీరానికి బయలుదేరినాడు.శ్రీశాల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతుండగా శుక్రవారం ఉదయం మహా పూర్ణాహుతి వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారు సతీసమేతంగా చక్ర తీర్థానికి మాండవ్య నది తీరానికి బయలు దేరినారు.డప్పు చప్పుళ్ళ మధ్య బ్రాహ్మణోత్తముల సమక్షంలో స్వామివారు పల్లకిలో పురవీధుల గుండా ఊరేగుతూ చక్ర తీర్థానికి బతుకమ్మ ఘాట్ సమీపంలోని మానేరు తీరానికి తీసుకెళ్లినారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి దేవాలయానికి తీసుకొచ్చారు.అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.